Registered No. 1118

విడిపత్రిక అణా

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO,

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 29 ★ మదరాసు 13-4-42 సోమవారము MADRAS, MONDAY APRIL 13, 1942 ★ No. 13

315354

సర్ స్టాఫర్డు క్రిప్సు ఆఖరుమాటలు

యూరపులో రెండవ రంగం ఆలోచనలు

బ్రిటను యుద్ధకార్యములకు కాంగ్రెసు అడ్డుతగులదు

భారత రక్షణ విధానమును అ॥ భా॥ కాం॥ సంఘం నిర్ణయించును

జపాను విజయమును భారతీయులు ఏ మాత్రము సహింపరు

పత్రికా ప్రతినిధులసభలో పండిత నెహ్రూ ప్రసంగం

క్రిప్సురాయబారము విఫలమగుటకు కారణముల వివరణ

ఢిల్లీ, ఏప్రిలు 12:— నేడు పత్రికా విలేఖరులసభలో పండిత జవహర్‌లాలు నెహ్రూగారు మూడుగంటల సేపు మాటాడారు. ఇదివర కెవరూ కూడా విలేఖరుల సభలో యింత హెచ్చుకాలము మాట్లాడి వుండలేదు. క్రిప్సుగారు మొదటి సారి పత్రికా విలేఖరులతో రెండు గంటలు మాట్లాడియుండిరి. నెహ్రూ గారిలాగు చెప్పారు:—

ఇండియా రష్యాల ప్రాముఖ్యము

"ఇప్పుడు జరుగుతూవున్న యుద్ధములో భారతదేశము చాలా ప్రాముఖ్యమును వహిస్తుంది. ఈ యుద్ధంలో ముఖ్యమైన రెండవ రంగం రష్యాదేశము. ఇండియా, రష్యా దేశాలు మాత్రమే యీ యుద్ధములో ముఖ్యతమములైన యుద్ధరంగాలు. ప్రస్తుత దేశరక్షణమే ప్రజలకందరికి ప్రధానమైన కర్తవ్యము. తక్కిన వేవీ ప్రధానములైన కర్తవ్యములు కావు. ఇటువైపైని రెండు మూడు నెలలలోపున రష్యా, జర్మనీ దేశాలకు జరుగుతూవున్న యుద్ధములో కలిగే ఫలితముమీద ఇండియాలోని స్థితిగతులు అత్యధికంగా ఆధారపడియుంటాయి. మూడు నాలుగు నెలలవరకు యీ యుద్ధంలో ఇండియాదేశం చాలా ప్రధాన్యతను వహిస్తుంది. యుద్ధం ఎంతకాలంవరకు ఎంతతీవ్రంగా జరిగేదిన్ని దీనిమీదనే ఆధారపడివుంటుంది. లండనులోను ఢిల్లీలోను ప్రభుత్వములకు సంబంధించిన మిక్కిలి గొప్పవారు తప్ప తక్కిన అన్ని దేశాలవారూ కూడా యీ విషయమును బాగా తెలుసుకొనేవున్నారు. వీరుమీత్రం విషయాలను త్వరగా తెలుసుకోలేరు. వాటిని త్వరగా అవగాహం చేసుకోలేరు. అందువల్లనె జపాను జర్మనీ దేశాలవారు రేడియోలద్వారా ఉద్రేకంతో కూడిన యిటువంటి వుగ్రమైన విజ్ఞప్తులను మన దేశీయులకు వినిపిస్తూవున్నారు.

జాతీయ ప్రభుత్వముయొక్క ఆవశ్యకత

భారతీయులందరు తమవిధిని సరిగా నెరవేర్తే భారతదేశం గొప్ప ఫలితము కలిగేలాను పనిచేస్తుంది. ఇప్పుడు వెంటనే యిండియాలో జాతీయప్రభుత్వము యేర్పడినయెడల యీ ప్రభుత్వమువారు యిండియాలోని ప్రజలలో సేనలోచేరుటకు అర్హులైనవారి నందరినికూడా సేనలో చేరుస్తారు. టాంకులు విమానములు, మొదలైన నవీన యుద్ధోపకరణములు ఇండియాలో యిప్పుడు హెచ్చుగా లేకపోయినప్పటికీ మన దేశంలో మనకు తయారుచేయగల తుపాకులు మొదలైనవాటినే భారతసైనికుల కందరికీ సప్లయిచేస్తాము. అప్పుడు ప్రపంచంలో పరిస్థితులలో యెటువంటిమార్పులు కలుగుతాయి? శత్రువుల దేశాలలోను మిత్రమండలి దేశాలలోను యెటువంటిపరిస్థితులు కలుగుతాయి?—అనే విషయములనుగురించి మీరు ఆలోచించవలెను.

'కాంగ్రెసువైఖరి గురించి ప్రశ్న

ఇప్పుడు క్రిప్సుగారికి కాంగ్రెసువారికి రాయబారాలు భంగమయినాయి గనుక యుద్ధకార్యాలలో ప్రభుత్వమునకు కాంగ్రెసువారు నిరోధములను కలిగించగూడదని యిదివరకు కాంగ్రెసువారు చేసిననిర్ణయములో మార్పు కలగుతుందా? అని ఒక విలేఖరి ప్రశ్నించెను.

ఇందుకు నెహ్రూగారు ఈ క్రిందివిధముగా ప్రత్యుత్తరమిచ్చిరి:—

"కాంగ్రెసువారి న్యాయమైన కోరికలను బ్రిటనుదొరతనమువారు తిరస్కరించినందున ఇండియాకు బ్రిటనుదొరతనమువారిపట్ల ఆగ్రహముకలగుట నిశ్చయమె కాని యిప్పుడు ఇండియాలో మిక్కిలి ప్రమాదకరమైన సమస్యలు ఏర్పడినందున బాధ్యతగలవా రెవరూ వీటినిగురించి అలక్ష్యముగా మాటలాడజాలరు. దురాగ్రహంవల్ల యుక్తాయుక్త వివేచనశక్తి తొలగిపోతుంది. ఇటువంటి ఆపత్కాలంలో ప్రశాంతంగా అన్నివిషయములను గురించిన్నీ ఆలోచించడం చాలా ముఖ్యమైన విషయము గనుక యిప్పుడు భారతీయులు బ్రిటను దొరతనంవారిమీద దురాగ్రహమును కలిగివుండజాలరు.

ఇండియాకు కలుగనున్న మహోపద్రవస్థితి

"ఇండియాకు కలుగనున్న మహోపద్రవస్థితిని తొలగించుటకు మనమేమి చేయవలెను?" అనే విషయమునుగురించే భారతీయులందరు ముఖ్యముగా ఆలోచించవలెను. ఇదే ముఖ్యతమమైన విషయముగాని బ్రిటను దొరతనమువారు భారతీయుల విషయంలో యేమి చేశారు? అందుకు ప్రతిగా మనమేమి చేయవలెను—అనేది ముఖ్యతమమైన విషయము కాదు. కాబట్టి ఇండియాలో బ్రిటను దొరతనమువారిప్పుడు చేస్తూవున్నట్టి న్నీ మన మిత్రులైన అమెరికావారిటువైపైని యిండియాకు వచ్చి చేయదలచినట్టిన్నీ యుద్ధకార్యాలన్నీ సరిగా కొనసాగుటకు కాంగ్రెసువారెటువంటి అభ్యంతరములను యెంతమాత్రము కలుగజేయరు. యుద్ధపరికరాల నిర్మాణము యిండియాలో వెంటనే మిక్కిలి హెచ్చుగా జరగవలెనని కాంగ్రెసువారు ముఖ్యంగా కోరుతున్నారు.

ప్రజ లిటువైపైని యేమి చేయవలెను?

ప్రజలు నగరాలను పట్టణాలను గ్రామాలను వదలి పారిపోగూడదు. బ్రిటనువారి యుద్ధకార్యాలలో భారతీయులు పాల్గొనకుండా బ్రిటను అమెరికాదేశాలవారికి భారతీయులు యెంతమాత్రము అభ్యంతరములను కలిగించగూడదు. ఇండియాదేశములో స్వపరిపాలనము యేర్పడినయెడల దేశరక్షణమునకు భారతీయులు ఎటువంటి యేర్పాటులను చేసేవారో ఆ యేర్పాటులన్నిటిని యిప్పుడే మనము చేయవలెను.

భారత కాంగ్రెసు సంఘసభ

15 రోజులలో అఖిలభారత కాంగ్రెసు సంఘసభ జరుగుతుంది. అప్పుడీవిషయముల నన్నిటిని గురించిన్నీ వారాలో చిస్తారు. ఇండియాలో ప్రజ లిటువైపైని దేశరక్షణము నిమిత్తము చేయవలసినపనిని నిర్ణయించి దానిని ప్రజల కందరికి తెలియజేస్తారు.

కాంగ్రెసువారి కార్యక్రమము

దొరతనమువారే దేశమును కాపాడవలెను. దొరతనమువారితో కాంగ్రెసు కిప్పుడేమీ సంబంధములేదు గనుక కాంగ్రెసువారు దేశములో ప్రజలసేనను యేర్పరచవలెను. కాని అప్పుడే ఇండియాలో గొప్ప ప్రమాదస్థితి యేర్పడినందున ప్రతిగ్రామంలోను, పట్టణంలోను ప్రజల కందరికీ కావలసిన వస్తువుల నన్నిటిని సమకూర్చుటకున్నూ ప్రజలందరినీ రక్షించుటకున్నూ తగిన సమగ్రమైన కార్యక్రమమును కాంగ్రెసువారిదివరకే సిద్ధపరిచారు ప్రతిగ్రామము స్వయంపోషకముగాను, స్వయంరక్షకముగానుకూడా వుండవలెను. ఇటువైపైని రాకపోకల సౌకర్యాలుకూడా వుండవు. గనుక ప్రతిగ్రామంలోను ప్రజల కందరికీ తిండిగుడ్డలు యివి పూర్తిగా లభించడానికి తగినయేర్పాటులన్నీ యిప్పటినుంచి జరుగుతూవుండవలెను. పట్టణాలలోను నగరాలలోను కూడా యీలాగే జరుగుతూవుండవలెను. శత్రుసేనలు యీ గ్రామాలలో ప్రవేశించకుండా గ్రామస్థులు నిరోధించజాలరు. శత్రువులను నిరోధించుటకు దొరతనము వారున్నూ కాంగ్రెసు వారున్నూ తగిన యేర్పాటులను చేయదలచిన యెడల వారికి ప్రజల సహాయం ముఖ్యంగా లభించవలెను. గ్రామాలలో అల్లరులు జరగకుండా మాచుట, ప్రజలకు ధైర్యమును కలిగించుట పదార్థములన్నీ మిక్కిలి విస్తారముగా నిర్మించబడేలాగు చేయుట మొదలైనపనులను గ్రామస్థులు చేయగలరు. ప్రజలలో సమర్థులైనవారిని ఆహ్వానించి వారికి ట్రెయినింగునిచ్చి నయడల వారు శత్రువులను ప్రతిఘటించుటకుకూడా సమర్థులవుతారు.

శత్రువుల కెంతమాత్రము లొంగగూడదు

ఇండియాలో బ్రిటను అమెరికా సైన్యములు జపాను సేనలతో పోరాడుతూవుంటే భారతీయులు చేతులను ముడుచుకొని కూర్చోవడానికి నేనెంతమాత్రము అంగీకరించను. యుద్ధంలో మనదేశీయులు శత్రువులకెంతమాత్రము లొంగగూడదు. గత 22 యేళ్లలోను మనము బ్రిటిషువారికి లొంగలేదు. గనక యిప్పుడు జపానువారికికూడా మన మెంతమాత్రము లొంగము.

ఉదాసీనత అంత మొందవలెను

మనదేశమును బ్రిటనువారు పరిపాలిస్తే మనకు వలికిందేముంది? రేపు జపానువారు పరిపాలిస్తే వలకకుండా పోయిందేముంది. మనకు వీరు యెక్కువా లేదు. వారు తక్కువాలేదు. మనం వుదాసీనులగా వుంటేసరి అనే భావం ప్రజలలో కలగడానికి నేనెంతమాత్రము అంగీకరించను.

జపానువారిని పూర్తిగా ప్రతిఘటించవలెను

భారతీయులు జపానువారిని పూర్తిగా ప్రతిఘటించవలెనే గాని వారి కెంతమాత్రము లొంగగూడదు. కాంగ్రెసువారి నిర్ణయము ప్రకారము ప్రజలందరు శక్తివంచనలేకుండా జపానువారిని ప్రతిఘటిస్తూనే వుండవలెను. జపానువారికి లొంగగూడదు. వారికి సహాయంచెయ్యగూడదు. వారికి సామగ్రులను సమకూర్చగూడదు. అన్నివిధముల వారికి చిక్కులను కలుగజేస్తూనే వుండవలెను. ఇండియాలో చాలావిస్తారమైన ప్రదేశాలలో చాలా సేనలులేవు. శత్రుసేనలు దేశమందంతటా వ్యాపించజాలవు. జపానుసేనలకు నలుప్రక్కలా ప్రజల సహాయాలు వుండనే వుంటాయి. ఈకార్యక్రమమును కాంగ్రెసువారు మాత్రమే కాకుండా దేశీయులందరూ కూడా దీక్షతో కొనసాగించవలెను. ప్రతిగ్రామమున్నూ స్వయంపోషకముగాను స్వయంరక్షకముగాను వుండేలాను చెయ్యవలెను.

వానరసేనల యుద్ధం

మనదేశీయులు వానరసేనల పద్ధతి (గొరిల్లావారు) ప్రకారం కూడా శత్రువులతో పోరాడుతూ వుండవలెను. భారత కాంగ్రెసువారేలాగున నిర్ణయించినా యీ యేర్పాట్లు ముఖ్యంగా జరిగితీరవలెను. ప్రజలు శత్రువులతో ఆయుధాలను ధరించి యుద్ధం చేయనక్కరలేదు. బ్రిటను దొరతనంవారి సేనలు జపానువారిసేనలతో యుద్ధం చేస్తాయి. పైని తెలుపబడిన పనులన్నిటినీ మాత్రం ప్రజలందరూ కూడా చేస్తూవుండవలెను.

మనము బ్రిటను దొరతనమువారిని ప్రతిఘటిస్తున్న పద్ధతి ప్రకారం జపానువారిని ప్రతిఘటించగూడదు. మనము బ్రిటిషువారికీ జపానువారికీ కూడా లొంగము. ఈ న్నిగొప్ప సమస్యల విషయములో 2½ సంవత్సరములనుంచి మనము సానుభూతిని తెలుపుతున్నాము. వాటి నిమిత్తము పోరాడుటకు మనము సిద్ధముగా వున్నామని కూడా తెలియజేశాము.

ఫాసిజము నాజీజము నిరసన

భారతీయులు ఫాసిజమును నాజీజమును చీనా మంచూరియా దేశాలలో జపానువారు చేసిన క్రూరకృత్యములను కూడా పూర్తిగా నిరసిస్తున్నారని మనమిదివరకే ప్రకటించాం.

బ్రిటను దొరతనమువా రిదివరకు న్యూనిచిలో అవలంబించిన సమాధానపద్ధతి పట్ల కూడా యుద్ధానికి పూర్వము మనము అసమ్మతిని తెలిపివున్నాము. శత్రువులతో సమాధానపడుటకు భారతీయు లిప్పుడు కూడా యెంతమాత్రము అంగీకరించరు.

జపాను, జర్మనీ దేశాలవారికి జయము కలుగకూడదు

జపాను జర్మనీ దేశాలవారికి జయము కలిగినయెడల ప్రపంచంలో అన్ని దేశాలకు కూడా మహానర్థకముతప్పకుండా కలుగుతుంది గనుక వారి కెంతమాత్రము జయము కలుగగూడదు.

సమాధానంకోసం విశ్వప్రయత్నం చేసినవి

భారత జాతీయప్రభుత్వంవారు జపాను వారిని వోడించవలెనని నేను ముఖ్యంగా కోరుతున్నాను. అందునిమిత్తము బ్రిటను దొరతనమువారితో సమాధానపడుటకు భారతకాంగ్రెసు కార్యసంఘంవారు సర్వశక్తులను వినియోగించారు, కాని చివరకు సమాధానం కుదురలేదు.

ప్రభుత్వమునకు ఇబ్బంది కలుగజాలదు

బ్రిటిషువారి యుద్ధకార్యాలలో వారికి మానసికమైన చికాకును కలిగించవలెనన్న వుద్దేశము మహాత్ముడికున్ను కాంగ్రెసుసంఘమువారికిన్ని లేశమైనా లేదు. కాంగ్రెసువారు బ్రిటను మిత్రమండలివారిపట్ల సానుభూతిని కలిగివుండకపోయినయెడల వారు దొరతనంవారి యుద్ధసన్నాహాల కన్నిటికీ కూడా ప్రత్యక్షంగానే ప్రబలమైన నిరోధమును కలిగించియుందురు. ఇండియాలో ప్రజలను సేనలో చేర్చుట యుద్ధసామగ్రులను నిర్మించుట మొదలయినపనులేవీ జరగకుండా కాంగ్రెసువారు చేసివుందురు. ప్రపంచంలో అన్ని దేశాలలోను సంపూర్ణస్వపరిపాలనం ఏర్పడవలెనని కాంగ్రెసువారు ముఖ్యంగా కోరుతున్నారు. అందుకు యీ యుద్ధంలో మిత్రమండలివారికి తప్పకుండా జయము కలుగవలెను గనుకనే ఇండియాలో కాంగ్రెసువారు బ్రిటనుదొరతనంవారి యుద్ధకార్యాలకు యే విధమైన అభ్యంతరములను కలిగించలేదు. బ్రిటిషువారితో కలసి పనిచేయుటకు మాత్రమే కాంగ్రెసువా రంగీకరించలేదు.

జపానువారికి అపారమైనచిక్కులను కలుగజేయవలెను

జపానువారికిమాత్రం భారతీయులందరూ అపారమైన చిక్కులను కలుగజేస్తూనే ఉండవలెను. ఇండియాలో బ్రిటిషువారి ఆక్రమణం యిప్పుడు పూర్తిగా తొలగింది. అది కేవలం నామమాత్రంగానే వుంది. జపానువారు ఇండియాను జయించినయెడల ఇది కొత్త ఆక్రమణం అవుతుందిగనక యిది నామమాత్రంగా వుండదు.

చీనావారు వోడిపోగూడదు

అయిదేళ్లనుంచి జపానువారిని ప్రతిఘటిస్తూవున్న చీనావారు చివరకు ఈయుద్ధంలో వోడిపోవుటకు నేనెంతమాత్రము అంగీకరించజాలను. నాకు ఇండియా ముఖ్యమైనది. ఇది స్వాధీనపరత్వమని నేను వప్పుకుంటాను. ఇండియా జపానువారి వశమైనయెడలతక్కిన దేశాలకు జయంకలిగినాదానివల్ల భారతీయులకేవిధమైన లాభమూ కలగదు. ఇండియాను జపానువారు శాసనము చెయ్యగూడదు.

భారతీయులలో మిక్కిలి హెచ్చుమందికి ఇండియాలోవున్న బ్రిటిషువారిపట్ల ప్రతికూలభావమెవుందిగానిలేశమైనా స్నేహ

(రెండవ పేజీ చూడుడు)

మేము మీకివ్వదగిన దంతయు నిచ్చితిమి

ఇంకను యివ్వదగిన దేమియు లేదు

రాయబారముల పర్యవసానమువై క్రిప్సుప్రకటన

ప్రస్తుతసమయమున రాజప్రతినిధి అధికారము వదలుకొన వీలు లేదనుట

కరాచీ, ఏప్రిల్ 12:— "భారతదేశప్రజ లెప్పుడో ఒకనాడు ఒడంబడికకు వత్తురను ఆశ నాకు పోలేదు. ఇట్టి ఒడంబడిక కుదురు నవకాశ మెప్పుడు నుండనేయున్నది. ఎప్పుడో ఒకప్పుడు మనము ఒడంబడికకు రాకతప్పదు. ఇది ఎప్పుడు జరుగునో నేను చెప్పజాలను. కాని ఒడంబడికకుదురుట భారతీయులమీదను, భారత పార్టీలమీదను, భారతనాయకులమీదను మాత్రమే ఆధారపడియుండును" అని కరాచీలో పత్రికాప్రతినిధులతో ప్రసంగించుచు సర్ స్టాఫర్డుక్రిప్సుగారు చెప్పిరి.

లండను వెళ్లుచు సర్ స్టాఫర్డుక్రిప్సుగారు సపరివారముగా నిచ్చటికి దయచేసిరి. సర్ స్టాఫర్డుగారు డస్సిపోయినట్లును, వ్యాకులము నొందినట్లు కనబడినను ఉత్సాహముగానే యుండెను. పత్రికాప్రతినిధు లడిగిన ప్రశ్నలన్నిటికిని ఆయన సావధానముగా ప్రత్యుత్తరము లొసంగెను.

ఇంకను యివ్వదగినది లేదు

కాంగ్రెసువారు కోరిన జాతీయప్రభుత్వ మేర్పరుచుచో ఎవ్వరికిని బాధ్యత వహింపని ఒకవిధమైన మంత్రివర్గ నియంతృత్వ మేర్పడునని మీరు మీ బ్రాడ్‌కాస్టులో చెప్పియుంటిరిగదా! ఇందు విషయమై మీ యభిప్రాయమును వివరింతురాయని యడుగగా సర్ స్టాఫర్డు క్రిప్సుగారిట్లు చెప్పిరి:—

మే మివ్వదగిన దంతయు నిచ్చితిమి ఇంకను యివ్వదగిన దేమియు లేదు. గతమును గూర్చి చర్చించుటవలన ప్రయోజనము లేదు. ప్రభుత్వములో చేరిన తరువాత గూడ నాయకులు తమ తమ పార్టీల ప్రతినిధులుగానే యుందురని నే నంగీకరింతును. కాని కాంగ్రెసువారి కోర్కె ప్రకారము జాతీయ ప్రభుత్వము రాజప్రతినిధికి బాధ్యత వహింపదు. ప్రస్తుత యుద్ధ పరిస్థితులలో యిట్టి మంత్రివర్గముపై కొంత అధికార ముండుటయావశ్యకము. అన్ని ప్రభుత్వ విధానములయందును మంత్రివర్గముపై నేదోయొక విధమైన అధికార ముండవలెను. ఈ యుద్ధ సమయములో రాజప్రతినిధి తన అధికారములను వదలుకొన వీలులేదు.

కాంగ్రెసువారి అసంతృప్తి

రాజ్యాంగ విధానములలో ప్రస్తుతము మార్పులుచేయకుండ రాజప్రతినిధి నిరాకరాధికారము (వీటో) విషయమై కొన్ని సంప్రదాయములు నేర్పరుచుట వీలుకాదా యనియడుగగా "మంత్రివర్గముతో సంబంధములు నిర్ణయించు నధికారము రాజప్రతినిధి కొసంగ నేను సిద్ధముగానుంటిని. కాని ఈ యేర్పాటు కాంగ్రెసువారికి సంతృప్తికరముగా నుండలేదు అని సర్ స్టాఫర్డుక్రిప్సుగారు చెప్పిరి.

వెంటనే ఎన్నికలు జరిగిన ప్రమాద మేమి?

యుద్ధసమయములో ఈజిప్టునందును, కెనడాయందును ఎన్నికలు జరిపియుండిరి గదా! అట్టులే నిజమైన జాతీయప్రభుత్వ మేర్పరుచుటకుగాను భారతదేశములోగూడ యెన్నికలు జరుపుటకు ప్రజలమైన ఆటంకము లేమికలవు, అని యడుగగా సర్ స్టాఫర్డు క్రిప్సుగా రిట్లు చెప్పిరి:—

ఈజిప్టు విషయము వేరు. ఈజిప్టుపై మాకెట్టి అధికారములేదు. కెనడా విషయము గూడ వేరే. యుద్ధము భారతదేశమునకుదగ్గర పడినది. కెనడా కంతదగ్గరకు రాలేదు, అనేకమాసములు, సంవత్సరములు సభలు, చర్చలు జరిపినగాని రాజ్యాంగ విధానమును మార్చ వీలులేదు.'

ఇంగ్లండు సంగతేమి? అని యొకవిలేఖరి యడుగగా క్రిప్సుగారు మందహాసముగా వించి, ఇంగ్లండులో వ్రాతపూర్వకమైన రాజ్యాంగవిధానము లేదు.' అని ప్రత్యుత్తర మొసంగెను.

మంత్రివర్గ బాధ్యత

మంత్రివర్గ బాధ్యతకు సంబంధించిన విషయము ఢిల్లీలో ఆఖరువరకు నడచుటకుపలేదు. కాంగ్రెస్ వారు హఠాత్తుగా ఈ విషయమును గూర్చి నాతో ప్రస్తావించిరనుట నిజము కాదు. కాని ఇతర సమస్యలపై విచారణ, పరిష్కారము జరిగినతరువాత ఈ విషయమై ప్రస్తావనజరిగెను." అని సర్ స్టాఫర్డుగారు చెప్పిరి.

ప్రస్తుత సూచనలు అభివృద్ధిదాయకములా?

ఇప్పటివలె ముందుగూడ బాధ్యత రాజప్రతినిధిదే యనుచో కాంగ్రెసు, లీగు, మున్నగు పార్టీల ప్రతినిధులతో కూడినట్టియు, ఇప్పటికంటె ప్రజాప్రతినిధులు యెక్కువగా నున్నట్టి కార్యనిర్వాహకవర్గము నేర్పరుచు సూచన పాత యేర్పాటులకంటె యేమి మెరుగు? అని యడుగగా, సర్ స్టాఫర్డుగా రిట్లుచెప్పిరి:—"కార్యనిర్వాహక వర్గములో నిజమైన ప్రజాప్రతినిధులను ప్రభుత్వమువారు నియమించియుండలేదని చెప్పుచుండిరి. ప్రస్తుత రాజ్యాంగ విధానమునకు లోబడి, ప్రజల ప్రతినిధులు కార్యనిర్వాహక వర్గమునందు చేరుట కది యవకాశ మొసంగుచున్నది. దీనికి నేను చాల ప్రాముఖ్య మొసంగుచున్నాను. ఇట్టి ప్రాతినిధ్యమున్నచో, దానికి గల ప్రజాగౌరవమువల్ల నేమంచిపలుకుబడి, ప్రాబల్యము కలుగును

కాంగ్రెసుకు ఏమియు లభింపలేదు

అంతకావలెను, లేదా ఏమియు నక్కర లేదు. అని కాంగ్రెసువారు కోరిరి. అంతయిచ్చుటకు వీలులేకపోయెను. కనుక కాంగ్రెసుకు యేమియు లభింపలేదు.

దేశరక్షణలో తోడ్పాటు

దేశరక్షణార్థము రాజకీయములకు సంబంధించిన అన్నివిషయములలోను తోడ్పడుటకు కాంగ్రెసు, లీగు మున్నగు పార్టీలు వాగ్దానము గావించెనా యని యడుగగా సర్ స్టాఫర్డుగా రిట్లు చెప్పిరి:—

"నాకు తెలియదు. యుద్ధములో సహాయము చేయుటకు ప్రజలలో నధికసంఖ్యాకులు తమతమ చేతనైనదంతయు చేతురని నా స్వకీయాభిప్రాయము. ఇట్లు చేతురని నేను ఆశించుచున్నాను. ప్రస్తుత ప్రభుత్వములో చేరి, దానికి తోడ్పడుచో ప్రజల సహాయము యిప్పటికంటె యెక్కువ ఫలప్రదమగును. ప్రభుత్వములో చేరకపోయినచో ప్రజల తోడ్పాటు లభించుట యెక్కువకష్టమగును.

నిర్బంధవిధానము ప్రారంభమగునా?

రాయబారములు భగ్నమైనందుకు ఫలితముగా దేశములో నిర్బంధవిధాన మధికమగునా? యని యడుగగా సర్ స్టాఫర్డుగా రిట్లు చెప్పిరి:— యుద్ధ కార్యములకు వారు ఆటంకముల కలిగించుచో యిబ్బంది కలుగును. ఎవరో ఒకరు యుద్ధము సాగింపవలసి యున్నది గదా!

జాతీయప్రభుత్వముపై అపనమ్మకం కలదా?

కాంగ్రెసువారికి సంపూర్ణాధికారము లొసంగుచో, యుద్ధము జరుగుచుండగా, నెప్పుడో ఒకప్పుడు జాతీయప్రభుత్వము దేశముపై దండెత్తివచ్చువారితో సంధిచేసుకొనునను భావము మీ మనస్సులో నెప్పుడైనను కలిగెనా? అని యడుగగా, 'ఇట్టి భావము నాకెన్నడు కలిగియుండలేదు. నాయకులందరు నిందువిషయమై నిశ్చింతగా నుండిరి. ఇతర దేశములను అపహరింప గోరు దేశములతో సంధి చేసుకొను ఉద్దేశ్య మెవ్వరికి లేదు.

ప్రభుత్వమువారు మరల ప్రయత్నము చేయరు'

ప్రజాప్రతినిధులు తమలో దాము ఒడంబడిక చేసికొన గలుగుచో ప్రభుత్వమువారి సమస్యను పునర్విచారించు నవకాశము లేదా యని యడుగగా 'ప్రజాప్రతినిధు లందరు ఏకమై ఒక ప్రణాళిక మాకు సూచించుచో బ్రిటిషు ప్రభుత్వమువారు దానిని విచారింపనెల్లప్పుడు సంసిద్ధులై యుందురు. కాని భారతీయులే అట్టి సూచనలు చేయదగి యున్నారని యిందు మూలకముగా స్పష్టము చేయుచున్నాను.

మైనారిటీలను నిరాదరణతో చూడజాలము

దేశమునందలి చిన్నచిన్న అల్పసంఖ్యాక సంఘములు అభివృద్ధిని శాశ్వతముగా నరికట్టెనని ఈరాయబారములు భగ్నమగుట వలన మనము తలపగూడదా? యని యడుగగా, సర్ స్టాఫర్డుగా రిట్లు చెప్పిరి:—

7 కోట్లమంది చిన్న అల్పసంఖ్యాకసంఘమని నేను తలపజాలను. సిక్కులు, నిమ్నజాతులు చిన్న అల్పసంఖ్యాకసంఘము లని గూడ నేను తలపజాలను. అల్పసంఖ్యాకసంఘములు ఎద్దానిని ఆపజాలరనుట నిజమే, కాని ఈ అల్పసంఖ్యాకముల అభిప్రాయము నిరాదరణతో చూడగలమని యిందుకు అర్థము కాదు.

౫ నిమిషములుగూడ నుండ గలిగెడి వాడను కాను

బ్రిటిష్ మంత్రివర్గమువారు యుద్ధానంతర రాజ్యాంగ విధానముపై దృష్టి నిలుపకుండ ప్రస్తుత మార్పుల విషయమై దృష్టి కేంద్రీకరించి యుండగూడదా? అని యడుగగా యుద్ధానంతర ప్రతిపత్తివిషయమై సూచనలతో గాక, ప్రస్తుత మార్పులతో మాత్రమే నేను వచ్చియుండినచో భారత దేశములో ౫ నిమిషములుగూడ నే నుండ గలిగెడివాడను కాను అని సర్ స్టాఫర్డుగారు చెప్పిరి.

నేరము నాదె, ఎవ్వరిది కాదు

నా రాయబారము విఫలమైనందుకు తప్పు నే నెవ్వరిమీద పెట్టను. కాంగ్రెసునుగాని, మరెవ్వరిని గాని నేను తప్పుబట్టను. నేరమును పూర్తిగా నా మీదనే పెట్టుకొందును అని సర్ స్టాఫర్డుగా రనిరి.

జాస్సనుసహాయము కోరినది కాంగ్రెసే

కర్నల్ జాన్సను కేవలము అనధికారికత్వా, వ్యక్తిపరముగా సహాయము చేసిరి. ఒడంబడిక కుదురుటకై ఆయన సలహానిచ్చి తోడ్పడిరి. సహాయముచేయవలెనని కర్నల్ జాన్సన్ గారిని మొదటకోరినది కాంగ్రెస్ వారే. దానితో ప్రెసిడెంటు రూజువెల్టు కెట్టిప్రమేయము లేదు. అని సర్ స్టాఫర్డుగారు చెప్పిరి.

వెనుకటిఅభిప్రాయములు మారలేదు

స్వయంనిర్ణయ సూత్రమును సంపూర్ణముగా నంగీకరించినప్పుడే భారతదేశ సమస్య పరిష్కారమగునని యిదివరకు నేను ప్రకటించియుండిన అభిప్రాయ మిప్పుడెంతమాత్రము మారలేదు. ఇట్టి స్వయంనిర్ణయాధికారమునకును సామ్రాజ్య తత్త్వమునకు పొందిక యెంతమాత్రము లేదని యిదివరకు నేను ప్రకటించియుండిన పోషలిస్టు అభిప్రాయము లింకను నాకు కలవు. కాని ప్రస్తుత స్థితిగతులు వేరు. ప్రస్తుత యుద్ధములో మనము జయింపవలసియున్నది. అని సర్ స్టాఫర్డుగారు చెప్పిరి. (అ. ప్రె.)

క్రిప్సుపార్టీవారు కరాచీనుంచి బయలుదేరుట

కరాచీ, ఏప్రిలు 13:— సర్ స్టాఫర్డుక్రిప్సుగారున్నూ వారిపార్టీ వారున్నూ ఢిల్లీనుంచి నిన్న కరాచీవచ్చారు నేడు వారు కరాచీనుంచి బయలుదేరారు.

నోటీసు

బండ్ల టైమింగుల మార్పు

ఈనెల 14-వ తేదీనుండి నెం 1 రు మద్రాసు - కలకత్తా మెయిలు, నెం 13 రు మలబార్-కొచ్చిన్ యెక్స్‌ప్రెస్, నెం 156 సూలూరుపేట-మద్రాసు లోకల్ నెం. 66 పొన్నేరి-మద్రాసులోకలు, బండ్ల టైమింగులు దిగువ తెలిపినప్రకారం మార్చబడును:-

నెం. 1 డౌన్ మద్రాసు - కలకత్తా మెయిలు మద్రాసునుండి బెజవాడకు

		మ-సి
మద్రాసు సెంట్రల్	బయలుదేరుట	17- 5
	బయలుదేరుట	17- 8
సూలూరుపేట	,,	19- 8
నాయుడుపేట	,,	19-36
గూడూరు	చేరుట	20-10
	బయలుదేరుట	20-55
నెల్లూరు	చేరుట	21-54
	బయలుదేరుట	21-59
బిట్రగుంట	చేరుట	22-51
	బయలుదేరుట	23- 6
ఒంగోలు	చేరుట	1- 2
	బయలుదేరుట	1- 7
చిన్నగంజాం	బయలుదేరుట	2- 1
చీరాల	,,	2-28
బాపట్ల	,,	2-51
నిడుబ్రోలు	,,	3-24
తెనాలి	చేరుట	3-56
	బయలుదేరుట	4- 6
బెజవాడ	చేరుట	5-20
	బయలుదేరుట	5-56

తరువాత మార్పులేదు

నెం. 13 ఎస్. ఐ. ఆర్. మలబార్ కొచ్చిన్ యెక్స్‌ప్రెస్

		మ-సి
మద్రాసు సెంట్రల్	బయలుదేరుట	19- 5
ఆర్కోణము	చేరుట	20-20
	బయలుదేరుట	20-50
వాలాజారోడు	చేరుట	21-24
	బయలుదేరుట	21-26
కాట్పాడి	చేరుట	21-51
	బయలుదేరుట	22- 5
మెయిల్‌పట్టి	,,	22-56
జోలారుపేట	చేరుట	23-52
	బయలుదేరుట	0- 34

తరువాత మార్పులేదు.

నెం. 156 సూలూరుపేట - మద్రాసు లోకల్

సూలూరుపేటనుండి పొన్నేరికి మార్పులేదు

		మ-సి
పొన్నేరి	చేరుట	16-42
	బయలుదేరుట	16 52
అనుప్పంబట్టు	,,	16-59
మింజూరు	,,	17-14
అత్తిపట్టు	,,	17-21
యెన్నూరు	,,	17-30

తరువాత మార్పులేదు.

నెం. 66 పొన్నేరి-మద్రాసు లోకల్

పొన్నేరినుండి యెన్నూరుకు మార్పులేదు.

		మ-సి
యెన్నూరు	బయలుదేరుట	20-38
తిరువత్తియూర్	,,	20-49
తండయార్పేట		—
కొరుకుపేట	,,	20-59
చేసిక్‌బ్రిడ్జి	చేరుట	21- 5
	బయలుదేరుట	21-10
మద్రాసు సెంట్రల్	చేరుట	21-16

కలకత్తా మెయిలుకు గూడూరులోను మలబార్ యెక్స్‌ప్రెస్‌కు ఆర్కోణములోను, ప్రయాణీకులు యూరోపియన్ అండ్ యిండియన్ రిఫ్రెష్‌మెంటు రూములలో భోజనము చేయగలుగుటకుగాను తగినంత విరామము యివ్వబడును.

మద్రాసు, 9-4-42. } హెచ్. జి. కార్పెంటర్ ఆక్టింగ్ చీఫ్ కమర్షియల్ మేనేజరు,

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

Rs. 5000 REWARD



దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాగు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముపలితనము లోకములో చేకుండచేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించిన ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

గుణములేనిచో డబ్బు వాపసుచేయుదుము. గంటలో ఫిర్యాదులు గట్టివరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, పూర్తిబలం సెంటెడ్ క్రీమ్ రు. 3 కిపా (పైపూతకు)

Dr. A. S. Murthy, Chicacole.

ఆంధ్రదేశ వార్తలు

గోరంట్ల

ఏప్రిల్ 8:—ఈ గ్రామసభ్యులు శ్రీ మల్లాది పూర్ణానందంగారి అధ్యక్షతన సమావేశమై గ్రామ యువజన సంఘమును స్థాపించిరి. శ్రీ మల్లాది పూర్ణానందంగారు అధ్యక్షులుగను యం. వెంకట్రామయ్యగారు కార్యదర్శిగను శ్రీ వద్దికాని బుడ్డయ్య, పటారి శ్రీనివాసమూర్తి, వెలుమశెట్టి వెంకయ్యగార్లు కార్యవర్గసభ్యులుగను ఎన్నుకోబడిరి. (ఒ. వి.)

తాళ్ళూరు

ఏప్రిలు 8:—మొన్నటి దినం ఈగ్రామపు యువకులు ఒక సమావేశము జరిపి గ్రామ యువజన సంఘమును స్థాపించిరి. ఈసంఘమునకు శ్రీ మల్లాది వెంకటేశ్వర్లుగారు అధ్యక్షులుగను వినుకొండ నరసింహారావుగారు కార్యదర్శిగను, అప్పలపాటి వరదరాజు, రామకోటి, పాపాసాహేబుగార్లు కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకోబడిరి. (ఒ. వి.)

బెజవాడ

మార్చి 8:—నిన్నటి దినము స్థానిక సీతారామ సమాజంవారు అచ్చిరెడ్డి రంగారావుగారి అధ్యక్షతన సమావేశమై శ్రీ॥ శ్రీ॥ తుంగల చలపతిరావుగారి మరణమునకు సానుభూతి తెలుపుచు తీర్మానము గావించిరి. (ఒ. వి.)

గురజాల

ఏప్రిల్ 7:—సరజాలలో జాతీయవార మహోత్సవములు నిన్నటినుండి అతివైభవముగా జరుగుచున్నవి. నిన్న సాయంకాలము తాలూకా కాంగ్రెస్ ప్రసిడెంటుగారైన శ్రీ ఉల్లి వెంకట్రామయ్యగారి అధ్యక్షతక్రింద బ్రహ్మాండమైన బహిరంగసభ జరుపబడినది. శ్రీ డి. యస్. వల్లభరావు, పట్టా నరసింహంగార్లు తదితరులు దేశరక్షణ నిర్మాణకార్యక్రమమును గురించి గంభీరోపన్యాసము చేసిరి.

ఉరుటూరు

ఏప్రిలు 8:—ఉరుటూరు గ్రామ మహిళాసంఘము శ్రీమతి మల్లిపెద్ది వెంకటచలంగారి యాజమాన్యమున 5 వ తేదీ సమావేశమై ఈ క్రిందికార్యవర్గమును ఎన్నుకొనిరి. నరా నీలావతిగారు (అధ్యక్షురాలు) పిన్నమనేని నారీరత్నశిరోమణిగారు (కార్యదర్శిని) కొపరాజు సీతామహాలక్ష్మిగారు (సహాయకార్యదర్శి) కార్యనిర్వాహక సభ్యురాండ్రు.

సజ్జా రత్తమ్మ, సజ్జా సీతారాఘవమ్మ, ముప్పిడి జాంబమ్మ, మల్లిపెద్ది వెంకటచలం సుంకర రత్నమాణిక్యంగార్లు. (ఒ. వి)

ఈతముక్కల

ఏప్రిల్ 8:— నిన్న ఈ గ్రామమునందు శ్రీ కోదండ రామస్వామి దేవాలయమువద్ద గుంటూరుజిల్లా ప్రపంచ ప్రజాయుద్ధ వైత్రి యాత్రా సంఘమువారు సభ గావించిరి. సి. యల్. నారాయణగారు "కె. వి. నరసింహంగారు" ఆచారిగారు యుద్ధముగురించి మాట్లాడిరి. (ఒ. వి.)

తిరుపతి అగ్రహారం

తుని, ఏప్రిలు 9:—

తునికి సుమారు 15 మైళ్ల దూరములో ఉన్న బెండపూడివద్దనున్న తిరుపతిఅగ్రహారములోపశ్చిమగోదావరిజిల్లా క్షత్రియకుటుంబ సహాయమున శ్రీ ఉప్పరాపల్లి వెంకటరామబ్రహ్మానందం మహర్షులవారు సుమారు 120 బస్తాల బియ్యము వినియోగపర్చి, శ్రీరామనవమి సప్తాహసందర్భమున అఖండముగా అన్నదానముచేసిరి. నిరుపేదలకు కొంతి వస్త్రదానము విద్వాంసులకు కొలదిసత్కారముకూడా గావించబడెను. పదరుక్షత్రియులలో ముఖ్యులు సాగి వెంకటసుబ్బరాజుగారు, కలిదండి రామచంద్రరాజు, పెనుమత్స సుబ్బరాజు, భూపతిరాజు సుబ్బరాజుగార్లు. (స్వ. వి.)

నంద్యాల

ఏప్రిలు 9:-నంద్యాల మోటారు డ్రయివర్ల యూనియను యాజమాన్యమున యిచటి బస్సుస్టాండునందు మంగళవారం సాయంత్రమున మోటారు పనివారల బహిరంగసభ శ్రీయుత కోడి నరసింహంగారి అధ్యక్షతను జరుపబడెను.

బస్సుపనివారల కష్టములను అధికారులకు నివేదింప ఒక వుపసంఘము నియమింపబడెను.

అయ్యవారి కోడూరు

నంద్యాల, ఏప్రిలు 9:—

ఆయ్యవారి కోడూరు గ్రామవాస్తవ్యులగు మంగటి వెంకన్న, మాల మద్దులేటి, జోయసుబ్బన్న, పులిశేఖ సాహెబు అనువలుసురు ఈ గ్రామ సమీపమునందుండు పంకలపానుయందు గతేమాసమున జరిగిన లయ్యవారి కోడూరు గ్రామ వాస్తవ్యులగు చిన్నపిచ్చిరెడ్డి అనువారి హత్యాసందర్భమున పోలీసువారిచే అరెస్టుచేయబడిరి. (సాత్యవిరుద్ధములు యీంకకుమందు ఆంధ్రపత్రికయందు ప్రకటింపబడినవి.) వారినిఅధికారులఎదుట హాజరుపర్చి స్థానిక సబ్‌జైలులనందు రిమాండు నందుంచి యున్నారు. (స్వ. వి.)

బెజవాడ అంజనాదేవి ఆది ఆంధ్ర వసతిగృహం

వార్షికోత్సవము—కార్యదర్శి నివేదిక

బెజవాడ, ఏప్రిలు 8:—

ఈ వసతిగృహము పన్నెండవ వార్షికోత్సవము ది 7-4-42 తేది సాయంత్రము గౌ॥ వి. రామదాసుపంతులుగారి యాజమాన్యమున జరిగినది. శ్రీరామదాసుపంతులుగారికిన్ని శ్రీ గొల్లపల్లి రాజాగారికిన్ని, కార్యదర్శిగారగు శ్రీ కూర్మయ్యగారు పుష్పమాలలు వేసిరి. వసతిగృహ బాలికల ప్రార్థనలతో వార్షికోత్సవము ప్రారంభమాయెను.

కార్యదర్శి వార్షికనివేదిక చదివిరి. వసతిగృహపు అభ్యుదయులు శ్రీ గొల్లపల్లి రాజుగారు సభను ప్రారంభించిరి. సభ అధ్యక్షులు శ్రీ రామదాసుపంతులుగారు మాట్లాడుచు వసతిగృహపు అభివృద్ధికి కార్యదర్శి కూర్మయ్యగారిని అభినందించిరి.

కార్యదర్శి నివేదిక

కార్యదర్శినివేదికలోని ముఖ్యాంశము తీసికొని ప్రకటింపబడినది:—

ఈ వసతిగృహము 1929 సం॥లో క్షేత్రశేషులను ఈదా వెంకయ్య, వేమూల శ్రీ కూర్మయ్యగార్లచే స్థాపింపబడినది. ఈదా వెంకయ్యగారు 1935 సం॥లో స్వర్గస్థులగుట వలనను, శ్రీ కూర్మయ్యగారు కాశీలో చదువుటకు వెళ్లుటవలనను, వసతిగృహము ఒక సంవత్సరకాలము మూయబడి 1936 సం॥లో శ్రీ కూర్మయ్య, శ్రీ వళ్ళా వెంకయ్యగార్లచే పునరుద్ధరింపబడినది. ప్రస్తుతము ఈ వసతిగృహములో 46 గురు బాలికలు కలరు. వీరు 4 వ తరగతి మొదలు 5 వ ఫారమువరకును చదువుచున్నారు.

ఈ వసతి గృహమునుండి ఒక బాలిక మద్రాసు ప్రభుత్వ దేశీయ వైద్యశాలయందు పశ్చిమ గోదావరిజిల్లాభీమవరపు వారి స్టయిపెండు వలన రెండవ సంవత్సరపు కోర్సుప్యాసు అయినది.

ఈ వసతిగృహమునుండి 7 గురు బాలికలు హరిజన సేవాసంఘమువారి విద్యార్థిభేదము వలన మంత్రసానికోర్సును చదువుటకు వెళ్లి 5 గురు కోర్సు పూర్తిచేసి తిరిగివచ్చిరి.

ఈ వసతిగృహమునుండి విద్యాశాఖా వైరెక్టరుగారి దయవల్లను, విశాఖపట్టణ ప్రథమ సర్కిలు ఇన్‌స్పెక్టర్సుగారి దయవల్లను 13 గురు బాలికలను గవర్నమెంటు వారిస్టయిపెండుతో హయ్యరుగ్రేడు టీచర్స్ ట్రైనింగుకు పంపగలిగిరి. వారిలో 5 గురు వారికోర్సులను పూర్తిచేసిరి.

ఈ వసతిగృహమునకు స్వంత భవనము అవసరమనియు అందులకు అందరు సహాయము సహకరలెవనియు కార్యదర్శిగారు విజ్ఞప్తి గావించిరి.

కడపజిల్లా రైతుయాత్ర

పులివెందులలో 16 వ తేది ప్రారంభమగును

చుండుపల్లి, ఏప్రిలు 8:—

ఈ జిల్లారైతుయాత్ర 16-4-42 తేదీన పులివెందుల తాలూకాలో మధ్యాహ్నం 2-30 గంటలకు శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారిచే ప్రారంభించబడును. ఈ యాత్రాదళమువారు పులివెందులతాలూకా రైతు సంఘాధ్యక్షుడగు శ్రీ వై. బి. కొండారెడ్డిగారి నాయకత్వమున ప్రస్తుతము 9 దినములు పులివెందుల తాలూకాలో మాత్రమే పర్యటనము చేయుదురు. (ఒ. వి.)

యమ్మిగనూరు

మొన్నటిదినము స్థానిక హైస్కూలు వార్షికోత్సవము శ్రీ బెల్లోణ భీమరావుగారి అధ్యక్షతను జయప్రదముగా జరిగినది. హెడ్మాస్టరు బి. సురరాజరావుగారు వార్షిక నివేదికను జదివిరి. ఆట పాటల పోటీయందు జయమొందినవారికి బహుమతులు పంపిపెట్టబడినవి. ఇంగ్లీషు, తెలుగు, కన్నడము, ఉరుదు భాషలలోని నాటకరంగములు ప్రదర్శించబడెను.

పత్తికొండ

ఏప్రిలు 10:—9-4-42 తేదీన రాత్రి 9-10 గంటల సమయమున ఉరుములు, మెరుపులతో వాన ప్రారంభమయ్యెను, గాలి యెక్కువగనుటచేత కొన్నిచెట్లు విరిగెను. కొన్నిమిద్దెలు బుంగలుపడి నీరంతయు ఇండ్లలో ప్రవహించి జనులకు తెల్లవార్లు నిద్ర లేకుండా బాధనొందిరి. 3, 4 రోజులక్రిందట వడగండ్లవానకూడా ఈ తాలూకాలో అచ్చటచ్చట కురిసినది. (స్వ. వి)

పెద ఆవుటపల్లి

ఏప్రిలు 9:—ఈ గ్రామములో నిన్న గ్రామ కాంగ్రెసు సంఘ యువజనాన్యమున బహిరంగసభ శ్రీపుట్టపంటి నాగభూషణంగారి అధ్యక్షతను జరిగినది. జాతీయవారోత్సవము నిర్వహించియు, నిర్మాణ కార్యక్రమము, గ్రామములో శాంతిసైన్యస్థాపన గురించి యు ఉపన్యాసములు చేయబడెను. ప్రతిరోజు జాతీయవారోత్సవ కార్యక్రమము జయప్రదముగా జరుపబడుచున్నది. (ఒ.వి.)

బందరు మునిసిపాలిటి

ప్రజారక్షణ ఏర్పాటులు

నీటినస్లయి కాలము తగ్గింపబడుట

(స్వకీయ విలేఖరి)

బందరు, ఏప్రిలు 11:—

బందరు మునిసిపల్ కౌన్సిలువారి స్పెషల్ మీటింగు నిన్న సాయంకాలము జనాబ్ యం. యం. తక్కీ సాహెబు, వైస్ చైర్మన్ గారి అధ్యక్షతను జరిగెను.

ప్రభుత్వపు వుత్తరువు ప్రకారం మునిసిపల్ బిల్డింగులకు రంగులువేయుటకును మునిసిపల్ బిల్డింగులలోను, మునిసిపల్ పార్కులోను, రాబర్టుసన్ స్కేరు ఏరియాలోను బ్రెంచీలు త్రవ్వుటకును, యుద్ధావసరతకు అవసరముగా రోడ్డు మెటీరియన్స్, సిమ్మెంటు ఇటిక వగైరాలు అనగా మామూలుగా కావలసినవిగాక అదనముగా కావలసినవాటిని వెంటనే తెప్పించుకొనుటకును, కమీషనరుగారు పెట్టిన ప్రొపోజల్సును కౌన్సిలువారు అంగీకరించిరి.

నీటి నస్లయి

ఎక్కువకాలమునకు కుళాయి చెర్వులలోనినీరు, చెర్వులలోనికి కాల్వనీరు, వచ్చుపర్యంతము, చాలదని ప్రస్తుతము రోజు 7 గంటల నీటి నస్లయిని 6½ గంటలకు మార్చుటకును కౌన్సిలువారు తీర్మానించిరి.

దీనిప్రకారం ఉదయం 5½ మొదలు 8½ వరకు వచ్చేనీరు 5-30 మొదలు 8 గంటల వరకు మాత్రమే సరఫరా చేయబడునని పౌరులు తెలుసుకొనవలసి యున్నది. అవసరకుబట్టి నీటి నస్లయికాలము యింకా తగ్గించుటకుగాని వేసంగియందు అదనముగా ఏర్పాటుచేసిన కుళాయిలకు, పర్మనెంటుగా ఒకచోట రెండుకుళాయి లున్నవాటిని ఒకటిగ మార్చుటకును చేయవలసివస్తుందని కమీషనరుగారు సూచించిరి.

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభవారి శుద్ధివ్రచారము

కడచిన 8 సంవత్సరముల ఫలితములు

గుడివాడ, ఏప్రిల్ 7:—

ఆంధ్రరాష్ట్రీయ హిందూమహాసభ పక్షమున ప్రచారకులు చుండూరు వెంకయ్యగారివలన కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరిజిల్లాలలోని గ్రామములలో పదునారు క్రైస్తవకుటుంబములకు జెందిన ముప్పదిమంది ఆర్యసమాజ పద్ధతులతో సంస్కరింపబడి మరల హిందూమతంలోనికి జేర్చుకొనబడిరి. ఈ సంఘమువారు గత ఎనిమిదిసంవత్సరముల నుండియు 1124 కుటుంబములకు జెందిన 8425 మంది క్రైస్తవులకు హిందూమతదీక్షనొసంగిరి.

విజయనగరంలో శాంతిసంఘం

విజయనగరం, ఏప్రిల్ 8:—

నిన్నటిదినం విజయనగర శాంతిసంఘ సమావేశము సరస్వతీ పఠనమందిరమున జరిగెను. ప్రమాద సమయములలో, నగరమున, నగరవాసులను రక్షించుట గురుపాయములు గలుగజేయుట విషయమై శాంతిసైనికదళమును ఏర్పాటుచేయుట గురించి సమాలోచన జరిగెను. యీ క్రిందివారితో కార్యనిర్వాహకవర్గముగా ఎన్నుకొనబడిరి.

అధ్యక్షులు:-శ్రీయుత వసుమూర్తి వీరభద్రస్వామిగారు బి. యే., ఎమ్. ఎల్. సి.

కార్యదర్శి:-శ్రీయుత వసంతరావు బ్రహ్మాజీ రావుగారు బి. యే. బి. యెల్.

సభ్యులు:- శ్రీపాద వెంకటనారాయణగారు బి. యే. బి. యస్. రత్నస్వామిగారు బి. రామసింగుగారు కె. సత్యనారాయణ పట్నాయక్‌గారు.

కోశాధ్యక్షులు:-శ్రీ డి. పి. శాస్త్రిగారు

శాంతిసైనికులకు ప్రథమచికిత్స గురించి శిక్షణ యిచ్చుటకు తగిన ఏర్పాటులు చేయబడినవి. (ఒ. వి.)

తిరుత్తని తాలూకా కాంగ్రెసు సంఘము

తిరుత్తని, ఏప్రిలు 8:—

తిరుత్తని తాలూకా కాంగ్రెసుసంఘ కార్యనిర్వాహకవర్గ సభ్యుల సమావేశము మొన్నటిదినము తిరువాలంగాడు గ్రామ పంచాయతీబోర్డు భవనములో శ్రీ ఇచ్చి పుత్తూరు నారాయణాచారిగారి యాజమాన్యమున జరిగినది.

తిరుత్తని తాలూకా శాంతిదళమునకు శ్రీ వి. దొరస్వామిపెట్టిగారు నాయకులుగను. శ్రీయుతులు యం. దొరకణ్ణు, ఎం. ఎల్. ఏ. మహమ్మద్ అబ్బాసుసాహెబు, బి. వెంకటాద్రి నాయుడు గారలు సహాయదళ నాయకులుగను ఎన్నుకొనబడిరి. శ్రీ యం. సుబ్బస్వామి మొదలియారుగారిని తిరుత్తని తాలూకాకు మా సవేశనము మీద కాంగ్రెసు ప్రచారకునిగా నియమించుట తీర్మానించిరి. (స్వ. వి.)

శిస్తుల రెమిషను

కర్నూలు జిల్లా రైతునాయకుల కోరిక

తీవ్రచర్య తీసికొన నిర్ణయము

కర్నూలు, ఏప్రిలు 11:—

కర్నూలు జిల్లా రైతుసేవకులయొక్క సమావేశము గత బుధ, గురువారములందు కర్నూలులో జిల్లారైతుసంఘ అధ్యక్షుడగు శ్రీయుత జి. రామిరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైనది. జైళ్లనుండి విడుదల చేయబడిన అఖిలభారత కిసాన్ నాయకులగు శ్రీ ఆచార్యరంగా, స్వామి సహజానందగార్లను అభినందించిరి.

యువకులకు శిక్షణ

యుద్ధములవల్ల దేర్పడబోవు ఆల్లకల్లోలాలు, లూటీలు, సాంఘిక దౌష్ట్యాలు తదితర భీతాహపరిస్థితులు యెదురొక్కనుటను ప్రజారక్షణ సంఘాలు యేర్పాటు చేయుటకును తీర్మానింపబడెను. పైకార్యక్రమ నిర్వహణమునకై యువతీయువకులకు తర్ఫీదు ఇచ్చుటకుగాను రాబోవు మే నెల 1 వ తేదీనుండి కాల్వబుగ్గలో శిక్షణశిబిరమును యేర్పాటు చేయుటకు తీర్మానింపబడెను. బర్మా, అస్సాము రాష్ట్రములలోనుండి భారతదేశమునకు వచ్చిన కాందీశీకులకు వృత్తిశిక్షణ యిచ్చుటకుగాను ప్రజోపయోగకరమైన పనులను ప్రభుత్వముపత్వరం ప్రారంభింపవలెననియు, దేశరక్షణ కొత్యాలలో పాల్గొంటామన్న రాజకీయఖైదీలను వెంటనే విడుదల చేయవలెనని కోరుచు తీర్మానము చేయబడెను.

శిస్తురిమిషను

జిల్లాలో శిస్తువసూళ్లు చేసిన గ్రామములలో మళ్లీ శిస్తు వసూలు చేయుటకు ప్రభుత్వమువారు తొందరపడుగనుక వగయచు పూర్తి రిమిషన్ ప్రకటింపవలెననియు, ఈ విషయమై తీవ్ర ఆందోళన చేయుటకు తీర్మానించిరి.

రైతునాయకుల లేఖ

కర్నూలు జిల్లా రైతు సంఘాధ్యక్షుడగు శ్రీ జి. రామిరెడ్డి కంభంతాలూకా రైతు సంఘ అధ్యక్షుడగు ఏ. సుబ్బారెడ్డి, కర్నూలు తాలూకా, రైతుసంఘాధ్యక్షుడగు శ్రీ బి. జయరాంరెడ్డి, నందికొట్కూరు తాలూకా రైతుసంఘాధ్యక్షుడగు శ్రీ ఆర్. సూర్యనారాయణ, నందికొట్కూరు తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ జి. పెంకటరెడ్డి, కర్నూలు తాలూకా రైతు సంఘ కార్యదర్శి యగు శ్రీ బి. సి. హెచ్. రామకృష్ణారెడ్డి, శిరువెళ్ల తాలూకా రైతుసంఘ ఉపాధ్యక్షుడగు కే. వెంకటసుబ్బారెడ్డి, కర్నూలుతాలూకా రైతుసంఘ సహాయ కార్యదర్శి యగు బి. సి. హెచ్. నాగిరెడ్డి, జిల్లా రైతుసంఘ వుపాధ్యక్షుడగు యస్. రామిరెడ్డిగార్లు యీ దినము ప్రభుత్వమునకు ఒక లేఖను పంపిరి. కర్నూలు జిల్లా రైతు సంఘమువారికి ప్రభుత్వములో యుద్ధకాలములో సంఘర్షణ జరుగుదుర్ఘటకు యిష్టము లేదనియు, భూమిశిస్తుల విషయమై కర్నూలు జిల్లా కలెక్టరుగారు చూపుచున్న ఉపేక్ష నిరాదరణలకు వగచుచు, తాము చట్టము ప్రకారము యిన్ని రోజులు చేయుచున్న ఆందోళనవల్ల ఫలిత మేర్పడలేదు గాని మొన్నటి దినం జరిగిన కర్నూలు జిల్లారైతు సేవకుల సమావేశములో తీర్మానం మేరకు ప్రభుత్వము నుండి యీ నెల 20 వ తేదీలోపల రిమిషను ఉత్తరువులు రానియెడల జిల్లాలో "పన్నుల నిరాకరణ" ఉద్యమమును ప్రారంభింపనున్నారని తెలుపుకొనియున్నారు. (స్వ. వి.)

గన్నవరం తాలూకా రైతు మహాసభ

ముస్తాబాద, ఏప్రిల్ 8:—

ఈ నెల 6 తేదీ సాయంత్రం మహాసభకు వచ్చిన ప్రతినిధులతోను యితర ప్రేక్షకులతోను పెద్దవూరేగింపు నగరసంకీర్తన జరిగిన పిమ్మట జపాను వ్యతిరేక దినోత్సవసభ జరిగెను. యీ సభకు పెండ్యాల వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

7 వ తేదీ వుదయము ప్రతినిధుల సమావేశము ప్రారంభమైనది. సమావేశమునకు మహాసభాధ్యక్షులు కోనేరు సత్యనారాయణగారు అధ్యక్షత వహించిరి.

కార్యదర్శి నివేదిక

సమావేశ ప్రారంభములో కార్యదర్శిగారు తమ సామర్థ్యానికి రిపోర్టును చదివినారు. రిపోర్టులో కార్యదర్శిగారు బుడమేటి వరదలను గురించి, బాగాయితీ శిస్తులను గురించి, గూడంగుళేసుల తూములను గురించి, పట్టా ట్రాన్సుఫర్లను గురించి, మెట్టప్రాంతములలో శిస్తుల రిమిషను గురించి, ధరల కంట్రోలును గురించి ఆయకట్టు నజరానాను గురించి, చెలుకుపండించే రైతుల కష్టములను గురించి విపులముగా గత సంవత్సరము తాలూకా రైతుసంఘము చేసినకృషిని గురించి నివేదించారు.

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శిగారైన కొల్లి సీతారామయ్యగారు జాతీయ జెండాను, ఎర్రజెండాను యెగురవేసిరి.

కృష్ణాజిల్లారైతుసంఘసహాయకార్యదర్శిగారైన హనుమర్లపూడి వెంకటసీతారామారావుగారు ప్రారంభోత్సవము జరిపిరి. (ఒ. వి.)

నోటీసు

సెంట్రల్ స్టేషన్‌లోను, మౌంటురోడ్, యెస్‌ప్లనేడ్ మరియు ట్రిప్లికేనులోను బుకింగు ఆఫీసులలోను పార్శిల్సు బుకింగు చేసుకొనుటకు గంటల మార్పు

"బ్లాక్‌ఔట్" రెగ్యులేషనులవల్ల యేర్పడిన పరిస్థితులమూలమున మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లోను, మౌంట్‌రోడ్, ట్రిప్లికేను, యెస్‌ప్లనేడ్, లోన్ బుకింగు ఆఫీసులలోను, పార్శిల్సు బుకింగుచేసికొను ప్రస్తుతపు ట్రాఫిక్ గంటలను మితపరచవలసిన ఆవశ్యకత యేర్పడినదని తెలియపరచుటకు కంపెనీవారు చింతించుచున్నారు. ఇప్పటినుండి లోన్ బుకింగ్ ఆఫీసులలో సాయంత్రము 4 గంటలకు తరువాతను సెంట్రల్ స్టేషనులో సాయంత్రము 5 గంటలకు తరువాతను బుకింగుకు పార్శిల్సు తీసికొనబడవు.

హెచ్. జి. కార్పెంటర్,
ఆక్టింగ్ చీఫ్ కమర్షియల్ మేనేజరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

మదరాసు రేడియో

(15-4-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళములో వార్తలు 7-50 గం. సంగీతం లేదా వర్తమాన విషయాల ప్రసంగం. 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. శ్రీమతి జి. కళ్యాణి (వీణ) 8-45 గం. పరదేశి 8 కార్డులు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ పి. యస్. శేషగిరిభాగవతరు (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి జి. కళ్యాణి (వీణ) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగు వార్తలు. 2-10 గం. శ్రీ పి. యస్. శేషగిరి భాగవతరు (గాత్రం) 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. శ్రీమతి సుందరితంపి (గాత్రం) 4-30 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 5-0 గం. శ్రీ ఐ. పిచ్చకణ్ణు సోదరులు (నాగస్వరం) 5-45 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు (ఫిడేలు) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-10 గం. శ్రీ ఐ. పిచ్చకణ్ణు సోదరులు (నాగస్వరం) 6-40 గం. వాణిజ్య వార్తలు. 6-45 గం. తెలుగులో వార్తలు. 7-0 గం. తమిళమున వార్తలు. 7-15 గం. శ్రీ కే. ఏ. శ్రీనివాసన్ (గాత్రం) 7-30 గం. దేశరక్షణ సూర్పి తమిళప్రసంగం. 7-45 గం. శ్రీమతి సుందరితంపి (గాత్రం) 8-30 గం. తమిళ నాటకం. 9-0 గం. యుద్ధసహాయోద్యమం సూర్పి ఆంగ్లమున ప్రసంగం. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో కలె. 5-45 గం. విరామం.

(60-98 మీటర్లు.) 6-0 గం. నుండి 6-10 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-10 గం. కన్నడమున వార్తలు. 6-20 గం. గ్రామీయులకై ప్రసారం(తెలుగు), 6-40గం. నుండి 7-0 గం. వరకు 211 మీటర్లలోవలె. 7-0 గం. ప్రబల సత్యనారాయణ (సారంగి) (విద్యుచ్ఛక్తి రికార్డు) 7-15 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీ కే. ఏ. శ్రీనివాసన్ (గాత్రం) 10-0 గం. గ్రామఫోను రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం. 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమునవార్తలు. 7-50 గం. పి. జే. గోవిందన్ రికార్డులు. 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం. ఫిలింపాటల రికార్డులు. 8-30 గం. శ్రీమతి యస్. టి. పట్టమ్మ, శ్రీ యస్. టి. రాజప్ప (గాత్రం) 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి యస్. టి. పట్టమ్మ, శ్రీ యస్. టి. రాజప్ప (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. వేదగిరిపాఠశాల. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 4-0 గం. శ్రీ ఈరోడు విశ్వనాథయ్యరు (ఫిడేలు) 4-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-10 గం. గ్రామీయులకై ప్రసారం. 6-35 గం. శ్రీ మాయవరం యస్. రాజంఅయ్యరు (గాత్రం) 7-0 గం. తమిళమున వార్తలు. 7-15 గం. వార్తావిశేషాల ఫీచరు. 7-30 గం. కొత్తమంగలం శ్రీనివాసన్ రికార్డులు. 7-45 గం. గ్రంథవిమర్శ (తమిళం) 8-0 శ్రీ ఈరోడు విశ్వనాథయ్యరు (ఫిడేలు) 8-45 గం. శ్రీ మాయవరం యస్. రాజంఅయ్యరు (గాత్రం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. గ్రామఫోను రికార్డులు. 9-55 గం. బి. బి. సి. ఏనారశ్రవణం. 10-0 గం. ముగింపు.

లండను మార్కెట్టు

(యూ. ప్రె. కేబిల్)

లండను, ఏప

అడ్రెసు మార్పు

భారత్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ తాలూకు రాజమండ్రీ బ్రాంచి ఆఫీసు 11-4-42 తేదీ లగాయతు తాత్కాలికముగ తణుకు గ్రామమునకు మార్చబడినదని పట్టాదారులకు, తదితరులకు ఇదుమూలముగా తెలియజేయడమైనది. ఇకముందు ఉత్తరప్రత్యుత్తరములు పై చిరునామాకు పంప ప్రార్థితులు.

ద్రోణంరాజు, బాపిరాజు,
బ్రాంచి శెక్రటరీ.

నోటీసు

ఎంపైర్ ఆఫ్ యిండియా లైఫ్ అస్యూరన్సు కంపెనీ లిమిటెడ్

కంపెనీ పాలిసీహోల్డర్లకు యేజంట్లకు ప్రజలకు యిందుమూలమున తెలియపరచున దేమనగా, సదరు కంపెనీ మద్రాసు బ్రాంచి త్యాగరాయనగరు నెం. 19, రామస్వామి స్ట్రీటుకు మార్చబడినది. కాబట్టి ఈ మార్పును గమనింపగోరెదను.

బ్రాంచి శెక్రటరి,
ఎంపైర్ ఆఫ్ యిండియా లైఫ్ అస్యూరన్సు కంపెనీ, లిమిటెడ్.
మద్రాసు బ్రాంచి:
19, రామస్వామి స్ట్రీట్,
త్యాగరాయనగరు.

ప్రకటనలు

ఒంగోలు డివిజనలు రాఫిలు

ఒంగోలు డివిజను రాఫిలు 6-4-42 తేది డ్రాచేయబడినది. 850 బహుమతులు యివ్వబడును. యీ బహుమతులు 26-4-42 తేది ఉదయం 9 గంటలకు ఒంగోలు సబ్ కలెక్టరువారి ఆఫీసులో యివ్వబడును. బహుమతులు వచ్చినవారు వారి టిక్కెట్లతో హాజరై బహుమతులు సంతకముచేసి తీసుకొని పోవలయును. బహుమతులు పంచిపెట్టిన తేదీకి ఒక నెలకరువాత, బహుమతులు వచ్చినవారు, తమకు దగ్గిరలోయున్న తహశీల్దారువారు లేక డిప్యూటి తహశీల్దారువారివద్ద టిక్కెట్లతో హాజరై, తమ బహుమతిని తీసుకొనవలెను. బహుమతులు పొందువారి టిక్కెటు నెంబర్లు జాబితా అచ్చువేసి ఒంగోలు డివిజను గ్రామములలో పంచిపెట్టబడును ఒంగోలు డివిజను వెలుపల గ్రామములలో యున్నవారికి పోస్టుద్వారా తెలుపబడును.

(సం) కే. కే. దాసు,
ప్రెసిడెంటు,
9-4-42 ఒంగోలు డివిజనల్ వార్ కమిటి.

మా సలహా పొందినయెడల మీ ఇన్‌కంటాక్సుగురించి ఏతొందరలు నష్టములు కలుగవు. ఎ. యస్. మూర్తి, ఇన్‌కంటాక్సు కన్‌సల్టెంటు, చిత్తూరు.

నా భర్తగారైన వెంకటాచార్యులు గార్కి కుమారు 15 లేక 20 దినముల నుంచి మతిస్థిమితము లేక, పిచ్చియెత్తి, ఆస్తి దుర్వినియోగము చేస్తూయున్నారు. పై వెంకటాచార్లుగారికి మైనరు కుమార్డు గలిగియున్నాడు. సదరు మైనరుకుమార్డు గోపాలాచార్యులకు నేను గార్డియనుగా యున్నానగనుక పై నాభర్తగారికి యుండుకొన్న సర్వఆస్తియన్ను పితార్జితముగాని, వారి స్వార్జితము యెంతమాత్రము గాదు, గాన వారికి యెవ్వరుగాని నగదుమూలముగాని వ్రాతమూలముగాగాని తణఖా, విక్రయాదులు పగైరాలమూలముగా గాని, బదుళ్లు యిచ్చియుండినయెడల నా మైనరు కుమార్డు గోపాలాచారి ఆస్తి యెంతమాత్రము బాధ్యతగానేరదు. యిచ్చినవారి నష్టపోవలసినదిగా యిందుమూలముగా తెలియపర్చడమైనది.

కందాడై మంగతాయారమ్మ,
వాడపల్లి, 31-3-42
రాజోలు తాలూకా తూ॥ గో॥ జిల్లా.

రోజాపుష్పలేహ్యం
మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిరేచనమును సక్కగా కలిగించును. 15 తు॥ డబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0
పి. శి. ఏ. అండు కంపెని, No. 2
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

అక్షరసాయన శాల,
ముఖ్యాలు.
ఆయుర్వేదౌషధములకు నిలయం.

పత్రికాప్రతినిధులతో పండిత నెహ్రూ ప్రసంగం

(1 వ పేజి తరువాయి)

భావములేదని నేను బాగానే తెలుసుకొనియున్నాను. గత 150 యేళ్లలోను ఇండియాలో బ్రిటను దొరతనము వారవలంబించిన పద్ధతివల్లనే వారిపట్ల ప్రజలకిటువంటి ప్రతికూలభావం కలిగింది. ఇది ప్రజల మనస్సులలో బాగా నాటుకొనిపోయింది.

పూర్ణ స్వాతంత్ర్యంవల్ల కలిగే గొప్పమార్పు

"ఇండియా కిప్పుడు సంపూర్ణమైన స్వతంత్రం లభించింది." అని కాంగ్రెసువారు ప్రజలకు తెలుపగలిగిన యడల బ్రిటిషువారిపట్ల ప్రజలకిప్పివరకున్న ప్రతికూల భావము తా ఆత్యద్భుతంగా అతి శీఘ్రంగానే తొలగిపోతుం దనడానికేమీ సందేహం లేదు.

బ్రిటిషుపట్ల అవిశ్వాసం గాని జపానుపట్ల సానుభూతిలేదు

భారతీయులకిప్పుడు బ్రిటిషువారిమీద అయిష్టత అవిశ్వాసము వున్నమాటేగాని జపానువారిపట్ల లేశమైనా సానుభూతిలేదు. బ్రిటిషువారిపట్ల గల ప్రతికూల భావంవల్లనే ప్రజలలో బకరిద్దరు చాలా అరుదుగా జపానువారిపట్ల అనుకూలభావమును వెల్లడిస్తూ వుంటారు. ఈలాగు వెల్లడించేవారు బానిసప్రవృత్తి కలవారు. వీరు దూరదృష్టిలేనివారు. బ్రిటనువారు ఇండియాను వదలిపోతే జపానువారు ఇండియా కు స్వాతంత్ర్యము యిస్తారని అనుకొనేవారందరు దేశానికి శత్రువులనే నేను చెప్పగలను. జపానువారెన్నడూ ఇండియాకు స్వాతంత్ర్యము నియ్యరు. జపానువారిప్పటివరకు యే దేశానికి కూడా స్వాతంత్ర్యము నిచ్చివుండలేదు.

సుభాషబోసుగారి పద్ధతి ఖండన

"సుభాషుచంద్రబోసుగారు సేనానాయకుడుగా వుండి జపానుసేనతో ఇండియాలో ప్రవేశిస్తే భారతీయులేమి చెయ్యగలరు?" అని ఒక విలేఖరి అడిగాడు.

అందుకు నెహ్రూగారిట్లు చెప్పిరి: — బోసుగారికి భారతకాంగ్రెసు సంఘం వారికి అనేక విషయాలలో అభిప్రాయ భేదాలున్నాయి. బోసుగారికి ఇండియా దేశంయొక్క అభిమానంలేదన్న అభిప్రాయం వ్యక్తిపరంగా నాకెంతమాత్రము లేదు. బోసుగారు చేసిన నిర్ణయము సరియైనదికాదని మాత్రమే నేను నమ్ముతున్నాను. ఈ నిర్ణయంవల్ల యిండియాకు స్వరాజ్యం వస్తుందని బోసుగారు మనకు పూర్తిస్థాయిగా నమ్మియుండవచ్చును. కాని దీనివల్ల స్వరాజ్యంరాదు. చాలా సంవత్సరాలకుపూర్వమే భారతకాంగ్రెసువారికీ బోసుగారికి సంబంధం దూరమయింది. ఇప్పుడిది మరింత దూరమయింది. బోసుగారి పద్ధతిని నేను తీవ్రంగా ప్రతిఘటిస్తాను.

నేను దేశం వదలిపోను

ప్రస్తుతసమయంలో భారతీయులందరూ ఇండియాలోనే వుండవలెను. కష్టాల నెదుర్కొనుటకు వారు వెనుదీయగూడదు. మీరిప్పు డొకసారి అమెరికాకు రావలెనని నాతో కల్నలు జాన్సనుగారు చెప్పారు. ఇటువంటిసమయంలో నేను ఇండియాను వదలజాలనని నేను జాన్సనుగారితో స్పష్టంగా చెప్పాను.

ఈమధ్య శత్రుదేశాలలోని రేడియోలు కూడా బోసుగారు మాట్లాడారు. అది ఆయన కంఠధ్వనే అని చాలామంది గుర్తించారు. ఆ ప్రసంగాలను బట్టి బోసు శత్రువులతో చేరారని నిర్ణయించవలసి వస్తూవుంది. ఏమరతులమీద బోసుగారు శత్రువులతో చేరారో వారు తెలియదు.

"మిత్రమండలి దేశాలవారిప్పుడు ఇండియాకు యెలాగు సహాయం చేయగలరు?" అని ఒక విలేఖరి అడిగాడు.

"ఇండియా స్వతంత్రదేశమని మిత్రమండలి దేశాలవారందరూ అంగీకరించవలెను. వారిలాగు అంగీకరిస్తే వారి సహాయమును నేను మనఃపూర్వకముగా స్వీకరిస్తాను.

అమెరికావారి సద్భావము

"ఇండియాలో వెంటనే జాతీయప్రభుత్వం యేర్పడవలెను. జాతీయప్రభుత్వవారు ఇండియాలో యుద్ధకార్యాలను అత్యధికంగా కొనసాగించవలెను" అని అమెరికాదేశం వారు మనఃపూర్వకంగా కోరుతున్నారని నేను నిర్ధారణగా చెప్పగలను.

భూమి దహనపద్ధతి

భూమిదహనపద్ధతి విషయంలో నేను గాంధిమహాత్మునితో యేకీభవించజాలను. నేను జాతీయమంత్రివర్గములో ఒక మంత్రి అవున్నయెడల దేశంలో శత్రువులకు వుపయోగకరమైన వాటినన్నిటిని అవి ప్రజలవైనా, ప్రభుత్వమువారివైనా కూడా తగులబెట్టవలెనని ఉత్తరువు చేస్తాను. ఇప్పుడు ఇండియాలో బ్రిటను దొరతనంవారీ పద్ధతి నవలంబించేయెడల వారీపద్ధతిని సరియైనరీతిని నవలంబించరు. జపానువారి కివి వుపయోగించకుండచేయవలెనని వారు కోరుతున్నప్పటికి భారతీయుల కివి అపలె వుపయోగపడగూడదనికూడా వారు కోరుతూవుంటారు. గనక ఇండియా బ్రిటనుదొరతనంవారు భూదహన పద్ధతి నవలంబించుటకు సేనంగీకరించజాలరు. నష్టమును కూడాదీయాలంటే బ్రిటను దేశంలో భీమాశద్ధతినికూడా యేర్పరచాలి. వీటిని మళ్లీ యేర్పరుస్తామని దొరతనంవారు పూచీ పడవలెను వీటిని మళ్లీ మరింత శ్రేష్ఠంగా కాకపోయినా యిపుడున్నరీతిగానైనా నిర్మించడానికి అమెరికావారు చాలా సహాయం చేస్తారనుకుంటాను.

క్రిప్సుగారి మనస్తత్వం

క్రిప్సుగారికి భారతనాయకులకు కనీసం 15 రోజుల పాటైనా సంభాషణలు జరిగాయి. ఏలాగైనా గౌరవప్రదమైన సమాధానం కుదరవలెననే కాంగ్రెసు కార్యసంఘంవారు ముఖ్యంగా కోరుతున్నారని దీనివల్ల స్పష్టంకాగలదు. గత 22 యేళ్లకు యేవిషయాలకు మేము యెంతమాత్రము అంగీకరించి యుండలేదో వాటికన్నిటికి కూడా మేమిప్పు డంగీకరించాము. దేశంలో అన్ని పార్టీలవారున్నూ ముస్లింలీగువారున్నూ హిందూమహాసభవారున్నూకూడా ఇండియాలో పూర్ణస్వరాజ్యము యేర్పడవలెననే కోరారు. ఈసారి క్రిప్సుగారు ఇండియాకు వచ్చినతరువాత అనేక ముఖ్యవిషయాలలోకూడా కాంగ్రెసువారు రాజీకి అంగీకరించారు.

శత్రువులకు లొంగగూడదు

దేశరక్షణ సంఘమునుపట్ల అత్యధికమయిన సానుభూతితో దానికి పూర్తిగా సహాయము చేయుటకు నేను నిశ్చయించాను. "కోట్లకొలది భారతీయులు సేనలో చేరుటకు సిద్ధంగా వున్నారు. దేశంలో స్త్రీలు పురుషులు యావన్మందినీ యేదో ఒకవిధంగా యుద్ధకార్యాలను నెరవేరుస్తూనే వుండవలెను. యుద్ధరంగాలలో భారతసేనలకు పరాజయము కలిగినా భారతప్రజలు జపానువారిని నిరోధిస్తూనే వుండవలెను. సైన్యాలకు శక్తివంచనలేకుండా యుద్ధంచేస్తాయి. చివరకు శత్రువులకు లొంగిపోతాయి ఇది సైనికశాఖవారి పద్ధతి.

రష్యా చీనా దేశాలవారి పద్ధతి

సైనికులు రణరంగంలో ప్రాణాలనర్పించవలసిందేగాని సజీవులై శత్రువులకు లొంగకూడదని రష్యా చీనాదేశాలవారు నిశ్చయించారు. రష్యా చీనాదేశాలప్రజలందరూ యీ పద్ధతినే అనుసరిస్తున్నారు. ఇండియాలోకూడా ప్రజలందరు యీ పద్ధతినే అనుసరించవలెను.

సర్వాధికారము ప్రధాన సేనానిదనుట

ఇండియాలో ప్రజాసేనను యేర్పరచవలెనని మేమనుకున్నాము. బ్రిటనుదొరతనమువారికి భారతనాయకులకు సమాధానముకుదిరి ఇండియాలో జాతీయప్రభుత్వం యేర్పడినాగూడా సేనలవిషయంలో సర్వాధికారము ప్రధాన సేనానిదేగాని దేశరక్షణ మంత్రిది కాదని క్రిప్సుగారు చెప్పారు.

మంత్రులు రాజీనామావల్ల ప్రయోజనమేమి?

ప్రజాసేన యేర్పరుచుట మొదలైన విషయాలలో ప్రధానసేనాని అభ్యంతరం చెప్పడరికూడా క్రిప్సుగారన్నారు. ప్రధానసేనానా అంగీకరించకపోతే ఇండియా ప్రభుత్వసంఘంవారు లేక మంత్రివర్గంవారు రాజీనామాలు నియ్యవచ్చుననికూడా క్రిప్సుగారు న్నారు గాని యిది సరియైన పద్ధతికాదు.

దేశీయులందరు మనఃపూర్వకంగా యుద్ధకార్యాలలో పాల్గొనుట

క్రిప్సుగారి సూచనలకు మేమంగీకరించి సెంటరులో జాతీయప్రభుత్వము యేర్పరచిన యెడల దేశీయులందరు మనఃపూర్వకంగా యుద్ధాలలో సహాయం చేసేలాగు మేము చేయగలుగుతామా అనేవిషయంలో మాకు చాలా ఆందోళనం కలిగింది.

బ్రిటను అహంభావం

మేమిలాగు క్రిప్సుగారితో చర్చించినదుకు, సంతచానిడులలో సామాన్య ప్రజలన్నూ న్యాయవాదులన్నూ చర్చించే రీతిగా మేము చర్చించాము" అని క్రిప్సుగారు తన ప్రకటనలో చెప్పారు. మామూలుగా బ్రిటిషు రాజకీయ వాయకులందరు మాటాడే ధోరణిలోనే క్రిప్సుగారు కూడా మాటాడారు. ఈ అహంభావము బ్రిటిషువారికి తప్ప మరే దేశంవారికి లేదు. "తనవాదమే సరియైనది. ఎదుటి పార్టీవారి వాదం కేవలం అక్రమమైనది" అనే గర్వం బ్రిటిషువారి కందరికీకూడా చాలా హెచ్చుగావుంది.

కడవటి సంభాషణ

క్రిప్సుగారికి, మాకవున్నప్రత్యుత్తరాలు జరగడంలో చాలా ఆలస్యమవుతూవుందని మాలానా అజాదుగారన్నూ నేనున్నూ క్రిప్సుగారి బంగళాకు వెళ్లి ఆఖరు సారి క్రిప్సుగారితో స్వయంగా మాట్లాడాము సమాధానం కుదరడం కోసము మేము మొదటినుంచి చాలాశ్రమతోనే పనిచేస్తున్నాము లేకపోతే చాలా రోజులక్రితమే యీరాయబారాలు ముగిసియుండును. అదివరకు తాను చెప్పినసంగతుల కన్నిటికి కేవలము విరుద్ధముగా ఆఖరుస భాషణలో క్రిప్సుగారు మాతో చెప్పారు.

ఇండియాలోవున్న భారతసేనకాదట

"ఇప్పుడు ఇండియాలోవున్న సేన భారతసేనకాదు. ఇది బ్రిటిషుసేనలో ఒక భాగమె. మొదటిమంచి ఇంగ్లాండులోనిన్నైసైనికాధికారుల వుత్తరువుల ప్రకారమే భారతసేన పనిచేస్తూవుంది. భారతసేనాని బ్రిటనులోనే అధికారుల పక్షమున పనిచేస్తున్నాడు." అని క్రిప్సుగారు మాతో చెప్పారు. ఇండియాలో స్వపరిపాలనము యేర్పడినయెడల భారతసేనకూడా భారతప్రభుత్వము నకు లోబడివుండవలెనని మేము చెప్పాము.

జర్మనీవారు భారత సైనికులను ప్రశంసించుట

ఖైదీగా పట్టుకోబడిన ఒక జర్మను దేశీయుడు తప్పించుకొనివచ్చి భారత సైనికులను చాలా ప్రశంసిస్తూ మాతో మాట్లాడాడు. "భారత సైనికులు యుద్ధరంగాలలో చూపుతూవున్న ధైర్యసాహసాలను జర్మనీవారు చాలా ప్రశంసిస్తున్నారు." భారతసేనపటిసేన జర్మనీలో వుంటే యింకా చాలా ఘనకార్యాలను చేసివుందును. బ్రిటిషువారికి లోబడివుండి బ్రిటిషువారికోసమే వీరిని ప్రశంసనీయంగా యుద్ధంచేస్తూ వున్నప్పుడు స్వాతంత్ర్యంగల తమ మాతృదేశంకోసం వీరింకా చాలా అధికంగా యుద్ధంచేస్తారనడానికేమీ సందేహంలేదు. అని జర్మనీలోని సేనానులు భారతీయుల సైనికులను ప్రశంసిస్తున్నారని యీజర్మనీ దేశీయుడు మాతో చెప్పాడు.

ఇండియాలో ఆయుధసామగ్రుల నిర్మాణం

ఇండియాలో ఆయుధసామగ్రుల నిర్మాణ సమస్య మాకుచిక్కును కలిగించలేదు. చీనాలోని పరిస్థితులకంటె ఇండియాలోని పరిస్థితులు చాలా అనుకూలంగా వున్నాయి ఇక్కడా దొరతనంవారు శ్రద్ధచేస్తే ఇండియాలో ఆయుధపరికరాల నిర్మాణం యింకా మూడురెట్లధికంగాకూడా జరగడానికి అవకాశం వుంది.

బ్రిటను మంత్రివర్గంవారికి క్రిప్సుగారికి అభిప్రాయ భేదాలు

ఆఖరుసారి మాతో క్రిప్సుగారు మాట్లాడినప్పుడు "ఇపుడున్న రాజప్రతినిధి కౌన్సిలు సంఘమునకున్నూ, సమాధానం కుదిరిన తరువాత యేర్పడనున్న రాజప్రతినిధి కార్యసంఘమునకున్నూ యేమీ తేడావుండదు." అని క్రిప్సుగారు స్పష్టంగా చెప్పారు. ఆఖరుసంభాషణలో క్రిప్సుగారు మంత్రివర్గము జాతీయప్రభుత్వము మంత్రులు అనే పదములను వుపయోగించనేలేదు. క్రిప్సుగారి ధోరణి యీలాగు మారుటకు బ్రిటను దొరతనంవారి బుద్ధియే కారణమని నాకు తోస్తుంది బ్రిటను దొరతనమునకున్నూ క్రిప్సుగారికిన్నీ అభిప్రాయ భేదాలు కలిగినట్లుకూడా నాకు తోచింది.

రాజప్రతినిధి కార్యసంఘము

ఇటువైనికూడా దీనిని రాజప్రతినిధి కార్యసంఘమనే పిలుచుటకుకూడా మేమంగీకరించాము. "ఈ సంఘం పూర్తిగా రాజప్రతినిధికి లోబడివుండవలెను. కన్వెన్షనులను గురించి మీరు రాజప్రతినిధితో మాట్లాడితే రాజప్రతినిధి అంగీకరిస్తాడు అని క్రిప్సుగారు మాతో చెప్పారు." 1940 ఆగస్టులో రాజప్రతినిధి చేసినప్రకటనలోని సూచనలనే కొద్దిమార్పులతో మేమిప్పుడంగీకరించవలెనని మీ అభిప్రాయమా? అని నేను క్రిప్సుగారినడిగాను. నేనాలాగడిగితే క్రిప్సుగారికి చాలామనస్తాపం కలిగింది.

మెజారిటీ పరిపాలన

రాజప్రతినిధి కార్యసంఘంలో అన్ని పార్టీల ప్రతినిధులు వుండడం మాకిష్టంలేకపోయినా దానికికూడా మేము పచ్చకున్నాము. ముస్లింలీగుహిందూమహాసభ, కాంగ్రెసు సిక్కుసంఘము మొదలైన అన్నిపక్షాలప్రతినిధులు దీనిలోవుంటారు. ఏపార్టీప్రతినిధులు యెంతమంది యీసంఘంలో వుండవలెనన్న విషయము నుగురించి మేము క్రిప్సుగారితో యెన్నడు మాట్లాడివుండలేదు. జాతీయప్రభుత్వంలో యే పార్టీవారు రెండు రుంటారనేది మాకు ముఖ్యం కాదు. దానికి నిజమైన ప్రభుత్వాధికారం వుండడమే మాకు ముఖ్యం.

సాంఘిక సమస్యగురించి కూడా మేమెన్నడూ చర్చించివుండలేదు. కాంగ్రెసు ముస్లింలీగు బ్రిటను దొరతనము యీ మూడు పార్టీలకు సమాధానం కుదిరితేచాలు. తక్కిన పార్టీల విషయం నాకు అవసరంలేదు. ఈ మూడు పార్టీలవారికి సమాధానం కుదరకపోతే యీ స్కీము పనిచెయ్యదు." అని క్రిప్సుగారు చాలాసారులు చెప్పారు.

కేవలం అనుచిత ప్రసంగము

ఈనెల 10 వ తేదీని క్రిప్సుగారు అజదుగారికి వ్రాసినలేఖలో మెజారిటీ పార్టీవారి కఠిన పరిపాలనమును గురించి క్రిప్సుగారు మొదటిపారి వ్రాశారు. గొప్ప రాజనీతిజ్ఞుడున్నూ సుప్రసిద్ధ న్యాయవాదియున్నూ అయిన క్రిప్సుగారిలాగు వ్రాయడం చాలా ఆశ్చర్యకరంగానే వుంది. మంత్రివర్గంలో 15 మంది మంత్రులుంటారని మేమనుకున్నామెగాని 15 మందిలోను మేమే పార్టీవారెంద రుండవలెనన్న విషయమును గురించి మేము చర్చించియుండలేదు. క్రిప్సుగారి సూత్రం తనమనస్సులో దీనినిగురించే మొదటినుంచీ అలోచిస్తున్నట్లు నాకు తోచింది యుద్ధసమయాలలో మంత్రివర్గాల నిర్మాణాలు అధికసంఖ్యాకులు వోట్లనుబట్టి జరగవు. మంత్రులందరికి సమానమైన దృక్పథం వుండనేయెడల ఆ మంత్రివర్గం పని చెయ్యదు. మెజార్టీ పార్టీవారి నిరంకుశ పరిపాలనము అని క్రిప్సుగారనడం పూర్తిగా అనుచితప్రసంగమే.

కార్యసంఘంవారి తీర్మానముతో యేకీభవించుట

భారత కాంగ్రెసు కార్యసంఘంవారి తీర్మానములో అజదుగారు దరిమిలాను క్రిప్సుగారికి వ్రాసిన వుత్తరాలలోను వున్నన్నీ అంశములతోను నేను పూర్తిగా యేకీభవిస్తున్నాను. జాతీయప్రభుత్వమును గురించి మేము క్రిప్సుగారితో తెలిపిన అన్ని మరతులను గురించిన్నీ జిన్నాగారూ సావర్కరుగారూ కూడా అంగీకరిస్తారనే నేను నమ్ముతున్నాను.

1935 ఇండియాప్రభుత్వచట్టంలో యుద్ధముగినేదాకా మార్పులనుచేయగూడదని కాంగ్రెసువారంగీకరించినారని క్రిప్సుగారొక లేఖలో వ్రాశారు ఇది నిజముకాదు "దీనిలో మార్పులంటే యుడానికి యేవిధమైన అభ్యంతరమూ మాకు కనబడలేదు గాని యుద్ధసమయంలో జాతీయప్రభుత్వము నేర్పరుచుటనుగురించి మాత్రమే మన మిప్పుడాలోచిస్తున్నాము గనుక వెంకటప్రభుత్వ చట్టమును మార్చుటనుగురించి మే మిప్పుడు చర్చించదలచుకోలేదు." అని మాత్రమే మేము క్రిప్సుగారితో చెప్పాము. (అ. ప్రె.)

నెహ్రూగారు జాన్సనుగారితో మాట్లాడుట

ఢిల్లీ, ఏప్రిలు 12:—

నేడు ఉదయమున నెహ్రూగారు కర్నలుజాన్సనుగారితో మాట్లాడారు.

అహింస

ఆవధర్మమా, సిద్ధాంతమా?

విమర్శలకు మహాత్ముని ప్రత్యుత్తరం

అహమ్మదాబాదు, ఏప్రిలు 12:—

నేడు హరిజన్‌లో గాంధిమహాత్ముడొక ప్రశ్నకు సమాధానము చెప్పుచు కాంగ్రెసు అహింసను ఆపద్ధర్మముగా అనుసరింపవలెనని కోరుచేపరిరైన మార్గము యిప్పటికిని నమ్ముచున్నానని. ఆఆడిగిన ప్రశ్నయాక్రింది విధముగనున్నది:—

"కాంగ్రెసు అహింసను సిద్ధాంతంగా గాకుండా ఆపద్ధర్మంగా అనుసరింపచ్చునన్నారే క్లిష్టసమయము వచ్చినపుడు అనుసరింపలేమని వదిలేయరా అని నేను కొన్ని సంవత్సరాలకింద భయపడుతూ మిమ్మల్ని నడిగితిని. అప్పుడు మీరు అట్లనని అనికొనుటలేదనిరి. ఇప్పటికిని అదే అభిప్రాయముతో నున్నారా? ఈ రోజున అహింసయందు నమ్మకమున్నవారు కొందరు జట్లుగా దేశమంతటా ప్రచారం చేయగల్గియుండేబాసుండేదని మీ రనుకొనుటలేదా? కాలమంతా వృథాయైనట్లును, బాధ్యతనుహించటానికి సంస్థలుమానట్లును యిపుడు గాన్పించుచున్నది."

గాంధిమహాత్ముడిట్లు ప్రత్యుత్తర మిచ్చుచున్నాడు:—

"అవును. కాంగ్రెసు అహింసను ఆపద్ధర్మంగానే అనుసరించవలెనని కోరుట యిప్పటికిని నా అభిప్రాయము. దానిని రాజకీయములలో ప్రవేశపెట్టినపుడు మరోవిధముగా జేయుటకు వీలులేదు. దక్షిణాఫ్రికాలోగూడా ఆపద్ధర్మముగానే ప్రవేశపెట్టితిమి. అక్కడది విజయముగాంచెను. కారణము అది చిన్న ప్రదేశము అదుపులో నుంచుటానికి సులభముగా ఉండేది. అంతేగాక సత్యాగ్రహులను కొద్దిమందే. ఇక్కడ దేశమా పెద్దది. అసంఖ్యాక సత్యాగ్రహసంఖ్య అంటా ఉన్నారు. వీరందరిని అదుపులోఉంచి లేగిన శిక్షణమొసంగుటయు కష్టము. అయినా వారు యిందు పాల్గొన్న విషయ అచ్చెరువు గలిగించును. ఇంకను వారు యెక్కువగా కోడ్పడి మంచి ఫలితములు గలుగునట్లు చేయుండవచ్చును. కాని యింతవరకు గల్గిన ఫలితములు నాకు ఆశ్చర్యమును కలిగించలేదు. ఇకను అహింసను సిద్ధాంతంగానమ్మినవారితో ప్రారంభించవలెనని కూర్చుంటేనే నాకక్కడనే తేలేవాడను. నేనున్నూ గొప్ప విశుద్ధాత్మునిగాను. ఎన్నోలోపము లున్నవి. అట్లాగే అటువంటి స్త్రీపురుషులతో గలుదారి తెన్నుగానని సముద్రము పైబడితిమి ఈ పడవ మునిగిపోకుండా యెంతటి తుపానులకైనా ఆగగలదని మాత్రము ఋజువైనందుకు భగవంతుని యెడ కృతజ్ఞులను.

ఆశ్చర్యకారంగానే వుంది. మంత్రివర్గంలో 15 మంది మంత్రులుంటారని మేమనుకున్నామెగాని 15 మందిలోను మేమే పార్టీవారెంద రుండవలెనన్న విషయమును గురించి మేము చర్చించియుండలేదు. క్రిప్సుగారి సూత్రం తనమనస్సులో దీనినిగురించే మొదటినుంచీ అలోచిస్తున్నట్లు నాకు తోచింది యుద్ధసమయాలలో మంత్రివర్గాల నిర్మాణాలు అధికసంఖ్యాకులు వోట్లనుబట్టి జరగవు. మంత్రులందరికి సమానమైన దృక్పథం వుండనేయెడల ఆ మంత్రివర్గం పని చెయ్యదు. మెజార్టీ పార్టీవారి నిరంకుశ పరిపాలనము అని క్రిప్సుగారనడం పూర్తిగా అనుచితప్రసంగమే.

కర్నల్ జాన్సన్ మధ్యవర్తిత్వము

(II)

సర్ స్టాఫర్డు ప్రకటన సత్యముకాదు

పండిత జవహర్లాల్ ప్రత్యుత్తరము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:—

పండిత జవహర్లాల్ నెహ్రూగారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

కాంగ్రెస్ నాయకులు కర్నల్ జాన్సను సహాయము కోరుటనుగూర్చియు, జాన్సన్ గారు మధ్యవర్తిత్వము చేయుటనుగూర్చియు సర్ స్టాఫర్డు క్రిప్సుగారు కరాచీలో గావించియుండిన ప్రకటన నిజము కాదు. ఈమాటలవలనప్రజలు దురభిప్రాయపడుటకు అవకాశములు కలవు. కర్నల్ జాన్సనుగారికి గాని, కాంగ్రెస్ నాయకులకు గాని యిందు విషయమై సర్ స్టాఫర్డు న్యాయము చేసియుండలేదు. మధ్యవర్తులుగా వుండవలసినదని యెవ్వరికి కోరు నుద్దేశ్యము కాన్నడును లేదు ప్రెసిడెంటు రూజవెల్టుగారి పేరును దీనిలోనికి అనవసరముగా నీడ్చుకొనివచ్చి జరుగుచుండిన పరిణామాల విషయమై యితరులు శ్రద్ధవహించుట సహజమేయైనను, ఈ విషయమునుమేము ఒక్క సర్ స్టాఫర్డు క్రిప్సుగారితోనే రాయబారములు జరిపితిమి. సంతృప్తికరమగు పరిష్కారము జరుగుట తన యభీష్టమని కర్నల్ జాన్సన్ గారు చెప్పినను, తనకు యెట్టిజోక్యము కలిగించుకొనలేదు. జరుగుచున్నదానిలో ఆయన జోక్యము కలిగించుకొనవీలులేకపోవుట సహజమేయైనను, మనసుమస్యలను ఆయన సానుభూతితో, సుహృద్భావమున విచారించినందులకు మనమాయన కెంతయు కృతజ్ఞులము.

బ్రిటిషుప్రభుత్వ వైఖరి

భారతదేశసమస్యను పరిష్కరింప బ్రిటిష్ ప్రభుత్వమువారు మరెట్టిప్రయత్నము గావింపనని సర్ స్టాఫర్డుగారు చెప్పియున్నారు. గారిధోరణిలోనే వారుండుటచే బ్రిటిష్ ప్రభుత్వమువారింకనవిషయమై ప్రయత్నము గావింతురని మన మాశించుటకేమీ లేదు. భారతదేశము యొక్క రాజకీయ, ఆర్థికాభివృద్ధి నరికట్టుటకు వారు సమర్థులు మరెట్టిదానికి వారు సమర్థులుకారు. ఈధోరణిలో లేని యితరులు యిందు విషయమై ప్రసక్తి కలిగించుకొనగలియున్నారు. దేశము స్వతంత్రముగా నుండి, ప్రజలు తమ జాతీయ ప్రభుత్వముద్వారా వ్యవహరింపగలినప్పుడే భారతదేశమును బాగుగా రక్షించుట సాధ్యమగును.

పత్రికలు, రేడియోచేసిన అన్యాయము

నేను చెప్పిన కొన్నివాక్యములను, వాని సందర్భమునుండితొలగించి కొన్నిపత్రికలూ రేడియోవారును ప్రకటించిరి. ఇదిన్యాయము కాదు. మనమాదికివచ్చు ప్రతివారిని, వారు పాతవారైనను సరే, క్రొత్తవారైనను సరే- మనము ప్రతిఘటిపవలసి యున్నది మనము లొంగరాదు. లొంగినచో ఆత్మనాశము కలుగును. కాని యితరులను బాగుగా ప్రతిఘటించుట వ్యక్తిగత విషయము కాదని గ్రహింపవలెను. బాధ్యత, అధికారముగల జాతీయ ప్రభుత్వమే యితరులను బాగుగా ప్రతిఘటింపగలదు ఇట్టి జాతీయ ప్రభుత్వమే ప్రజలకు ఉత్సాహము కలిగించి, వారి కార్యాచరణకు ప్రోత్సహింప గలదు. ఈ విషయము స్పష్టము. ఎవ్వరు దానిని లెక్కజేయకుండ జాలరు. భారత దేశమందు ప్రధాన సమస్య యిదియే.

ఒర్మా రాజకీయస్థితి

చుంకింగు, ఏప్రిలు 12:—

చీనా అధ్యక్షులను మాడం చియాంగుకై షేకు దంపతులు పదిరోజులకిందట బర్మాకు వెళ్లి అక్కడనో, నాండలేమైనా మాట్లాడివచ్చిరి. చీనా సేనలను యుద్ధరంగములందు చూచి, బ్రిటిషు అమెరికను సేనాధిపతులతో సంప్రదించి వచ్చిరి. పమిష్టి యేర్పాటులు దిట్టపరచుకొనుటయేగాక బర్మా రాజకీయ పరిస్థితులనుగూడా వారు ఆలోచించిరని తెలియుచున్నది. లియంసుహోను ట్సావోగారు రాజకీయ వ్యవహారముల చిన్నమంత్రి అబ్బులాయిషు (బౌద్ధమత నాయకుడు) త్వరలో బర్మాకు పోవుచున్నారు.

గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ

తెనాలి, ఏప్రిలు 12:—

దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులు గారి మధ్యవర్తిత్వము ఫలితముగ తెనాలిలోనే జాగ్రవజిల్లా ఆంధ్రమహాసభ జరుగుటకు బాపట్లలోని ఆహ్వానసంఘమువారు అంగీకరించిరి. నేటిదినం తెనాలిలో ఈసభ ప్రారంభమైంది. (స్వ. వి.)

క్రిప్సు రాయబారము

బ్రిటిషు పార్లమెంటులో చర్చ

ఇప్పుడు జరుగదు

లండను, ఏప్రిలు 12:—

క్రిప్సుగారు తిరిగి ఇంగ్లాండు చేరినప్పుడనే భారతదేశ వ్యవహారములగూర్చిన చర్చ బ్రిటిష్‌పార్లమెంటులో జరుగును. కామన్సు సభలో అప్పుడు క్రిప్సుగారు జరిగినవిషయములను సవిస్తరంగా నివేదింపగలరు. కాని కామన్సుసభలో బ్రిటిషుప్రధానియగు చర్చిలుగారు యుద్ధపరిస్థితులను సింహావలోకనముగా విమర్శించి చెప్పెదరు. కాని ఆ విమర్శానంతరం సభలో చర్చ ఏమియు జరుగదు.

రహస్య సమావేశం

యుద్ధపరిస్థితులనుగూర్చి త్వరలోనే పార్లమెంటుసభలో చ

అపాయం ఎదురొక్కవటానికి పట్నంలో ఏర్పాట్లు

హైకోర్టు వేసంగి సెలవులు ఇవాళనుంచే ప్రారంభం

సెలవులకోర్టు కోయంబత్తూరులో ఉంటుంది

ప్రభుత్వపు సెక్రిటేరియటు మార్పు

చెన్నపురి, ఏప్రిలు 13:—

మద్రాసుహైకోర్టు వేసంగిసెలవలకు సోమవారం ఏప్రిల్ 13 వ తేదీనుండి జూన్ 23 మంగళవారం వరకు మూసివేయడ మైనదని కోర్టుప్రకటన తెలుపుతోంది. ఇదివరకు అనుకున్నట్లుగ మే 2 వ తేదీనుండి గాక, ప్రమాద పరిస్థితులవల్ల ఈ ఏర్పాటు చేయబడిందని తెలుస్తోంది.

వేసంగిసెలవుల కోర్టు కోయంబత్తూరులో ఉంటుంది. వేసంగిసెలవుల కోర్టు జడ్జీలుగ న్యా॥ బెల్, న్యా॥ హాపెల్ గారలు నియమించబడినారు. ఈ మధ్యలో ఏమైనా మార్పు జరిగితే తప్ప ఇప్పటి ఏర్పాటు ప్రకారం ఫస్టుఫిట్టింగ్ అక్కడ ఏప్రిల్ 28 తేదీన ఉంటుంది. అత్యవసర దరఖాస్తు లేమైనా యుంటే ఆ ముందురోజు మధ్యాహ్నం 1½ గం॥లకు వెకేషను ఆఫీసరుకు దఖలు పరచకోవలెను.

స్మాల్ కాజెస్ కోర్టు, సిటీసివిల్ కోర్టుల సెలవులు గూడా సోమవారం 13 వ తేదీ ఇవాళనుంచే ప్రారంభమవుతున్నాయి.

జనం వెడుతూనే ఉన్నారు

చెన్నపురి, ఏప్రిల్ 13:—

సెంట్రల్, ఎగ్మూరు స్టేషన్లనుండి చాలమంది ప్రయాణీకులు నిన్న పట్నంనుంచి వెళ్లిపోయారు. మామూలు మెయిల్లు, ప్యాసెంజర్లకు తోడు ఎగ్మూరునుంచి నాల్గు స్పెషల్ రైళ్లు సెంట్రల్నుంచి రెండు స్పెషల్ బస్సు వెళ్లినవి

మద్రాసు పెనెన్సియరీ ఖైదీలను తీసుకొని ఒక స్పెషల్ ట్రెయిను నిన్న బళ్లారి వెళ్లింది. వాళ్లను అల్లీపురం జైలులో ఉంచుతారు నిన్నుదయం రావలసిన కలకత్తా మెయిల్ 8 గంటలు ఆలస్యంగా వచ్చింది. బొంబాయి ఎక్స్ప్రెస్ 5 గం. రాత్రి ఆలస్యంగా వచ్చింది.

సుమారు లక్ష 30 వేలు వెడలిపోయేరు

మద్రాసు, ఏప్రిల్ 13:—

మదరాసులో 7 వ తేదీన విమానదాడి హెచ్చరిక చేసినప్పటినుండి యిప్పటివరకు బస్సులమీద రైళ్ళమీద పూరువిడచిపోయిన వారు సుమారు దినమునకు 20,000 వుంటారనీ, మొత్తం 1 లక్ష 30 వేలమంది వెడలిపోయి యుంటారు. శనివారంనుండి వెళ్ళిపోయే వారిసంఖ్య మరీ జాస్తి అయింది. నేడుకూడ సెంట్రలు ఎగ్మూరులనుండి స్పెషలురైళ్లు వెళ్లినవి.

వైద్యపరీక్షలు ఇవాళ

మద్రాసు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ ఇట్లు ప్రకటించుచున్నాడు:—ఎం. బి. బి. ఎస్. ఆఖరు సంవత్సరం విద్యార్థులకు క్లినికల్ పరీక్ష జనరల్ హాస్పిటల్లో ఇవాళ ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతుంది మెడికల్, సర్జరీ, మిడ్ వైఫరీ, అన్నిట్లలో ఇవాళే పరీక్ష చేస్తారు. దీనితో ఇదివరకు మైంటేబిల్ రద్దు అయినట్లే.

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షల వాయిదా

గవర్నమెంటు ఎగ్జామినేషన్ల కమిషనరు, ఈనెల 14 వ తేదీన ఏర్పాటుచేయబడిన టెక్స్టైల్ సబ్జక్టు, 22 వ తేదీన ఏర్పాటుచేయబడిన ఇంజనీరింగ్ కామర్సు సబ్జక్టు పరీక్షలు మళ్లీ చెప్పేవరకు వాయిదావేయబడినట్లు ప్రకటిస్తున్నారు. పరీక్షలు ఎప్పుడు జరిపేది ముందు తెలుపబడుతుంది.

పాఠశాలలు మూసెయ్యచ్చు

పట్నంలో ఇంకోపనిచేస్తున్న పాఠశాలలను వెంటనే మూసెయ్యాలని విద్యాశాఖాధికారు లుత్తర్వునిచ్చినట్లు తెలియుచున్నది. ఇంతవరకు పట్నంలో చాలా పాఠశాలలు మూసేశారు. అయితే రూల్సుప్రకారం 220 హాజరుపట్టీ పూర్తికాని ప్రాథమికపాఠశాలలు ఇంకాకొన్ని పనిచేస్తున్నాయి. ఇట్లాంటివిగూడా మూసెయ్యచ్చు.

రాత్రి శవదహనంకూడదు

సూర్యాస్తమయం అయ్యాక శవాలను శ్మశానాలలో తగులపెయ్యకూడదనీ రాత్రి బ్లాక్-ఔటు నిబంధనలు అమలునందున్న ఈరోజుల్లో పెద్దమంటలు కనిపించరాదనీ పగటిపూటే శవదహనం జరుపాలనీ కార్పొరేషను హెల్త్ఫీసరు ప్రకటిస్తున్నారు.

భూమ్యాకార స్వామి ఉత్సవం

శ్రీ భూమ్యాకారస్వామి ఉత్సవం ఏటా జరిగినట్లుగ శ్రీ పెరంబుదూరులో ఈసంవత్సరం జరగదు. ఇందుకు యుద్ధపరిస్థితులే కారణం.

మచిలీపట్నంలో దీపాల నిర్బంధములు

(*)

సముద్రతీరానికి 50 మైళ్ల లోపు దీపాలుండకూడదు

(స్వకీయ విలేఖరి)

మచిలీపట్నం, ఏప్రిలు 13:—

మచిలీపట్నములో విమానదాడి రక్షణ యేర్పాటులకనుసరించి నిన్న రాత్రి నుండి పూర్తిగ దీపాలు ఆర్పేస్తున్నారు. ఇండ్లలో నుండి బయటకు వెలుతురు రాకూడదని ప్రజలకు ఉత్తరువు చేసిరి. సాయంకాలముతో దుకాణా లన్నీ మూసేస్తున్నారు. ప్రజలు వెడలి పోతున్నారు.

సముద్రతీరానికి 50 మైళ్ళ లోపు పూర్తిగ చీకటిగా నుండాలని ఉత్తరువు చేసిరట. బస్సు రవాణా నిలిచిపోయింది. మునిసిపలు పార్కులోను యితర చోట్లను గోతులు త్రవ్వుచున్నారు.

భారత దేశ సమస్య

చైనావత్రికల వ్యాఖ్యలు

బొంబాయి, ఏప్రిల్ 12:—

క్రిప్సుగారి రాయబారములు విఫలములైనవని గుర్తించినంతమాత్రమున ప్రయోజనం లేదని చైనాలోని పత్రికలు వ్రాయుచున్నవని చుంకింగునుండి వార్తవచ్చినది. "టాకుంగు రావో" అను చైనాపత్రిక యిట్లు వ్రాసెను. ఇండియాకు, బర్మాకు, సింహళమునకు మిత్రమండలినేతల సర్వాధిపతిగా వావెలు నియమింపబడి యుండవలెను.

భారతదేశరాజ్యాంగ ప్రతిష్టంభనా సమస్యను పరిష్కరించుటకు ఇంగ్లాండున్న, అమెరికాయున్ను చైనాయున్ను ఇండియా నాయకులున్నూ కలిసి కృషి చేయవలెను. ఈ నాలుగురాజ్యాలున్నూ కలిసి జపానుసేనలు ఇండియాలోనికి ప్రవేశించకుండా ఉండే కట్టుదిట్టములను వెంటనే చేయవలెను.

'సాటంగుపావో' అనుచైనా సైనికశాఖా పత్రిక యిట్లువ్రాసెను:-

పూర్వమునకన్న అమెరికాయొక్క బలం హెచ్చినది. కాని, జపానువారిబలము తగ్గినది. ఇప్పుడు ఇండియామీదకు జపాను దండెత్తుటవల్ల ఇండియాయున్ను ఇంగ్లాండున్ను ఏకముఖముగా జపాను నెదిరించుటకు అవకాశ మేర్పడగలదు.

నెక్రటేరియట్ మార్పుకు ఏర్పాట్లు

ఆదివారం సెలవురోజయినా సెక్రటేరియట్ ఉద్యోగులంతా హాజరయారు. సెక్రటేరియట్ నందలి కార్యాలయాలన్నిటికోట అవతల సురక్షితమైన ప్రదేశానికి మార్చుటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాన్-ఎస్సెన్షల్ డిపార్టుమెంటులు ఇదివరకు చెప్పినట్లు ఊటీకి పోతాయి.

స్టీమ్ బాయిలర్ల చీఫ్ ఇన్స్పెక్టరు ఆఫీసు

మద్రాసు ది చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ ఆఫీసు చెపాకునుంచి మైలాపూరు మాడ్రేస్ రోడ్డు 'కిల్లోనిక్' భవనానికి ఏప్రిల్ 11 వ తేదీనుంచి మార్చబడినది.

హోటల్ ప్రొప్రయిటర్లకు నోటీసులు

పాత్రసామాన్లు వగైరా తీసుకుపోరాదు

చెన్నపురి, ఏప్రిల్ 12:—

బాగా ఇబ్బందిగా ఉన్నచోట్ల వెంటనే హోటళ్లను తెరవవలసిందిగ సివిల్ డిఫెన్సు కమిషనరైన మద్రాసు కలెక్టరుకు ప్రభుత్వమువారు లోగడ ఇచ్చిన తాఖీదు ప్రకారం భారతరక్షణ నిబంధనలక్రింద మద్రాసు కలెక్టరు జె. బి. బ్రౌన్ గారు మోడరన్ కేఫ్, కరాచీకేఫ్, ఉడిపిహోటళ్ళ ప్రొప్రయిటర్లు పాత్రసామానులుగాని, బెంచీలు, కుర్చీలు, బల్లలు వగైరాలుగాని హోటళ్లనివాసం బయటకు తరలించుకుపోకుండా నోటీసు జారీచేశారు. ఒకవేళ అట్లా వాళ్లు చెయ్యదలచుకుంటే, ప్రజలకు ఆహారవసతి ఇబ్బందిగాకుండాఉండేపక్షంలో లైసెన్సు పొందితేనేగాని ఏమీ తీసుకుపోరాదు.

నగరంలోఉన్న ఇతర ముఖ్యహోటళ్ల వాళ్లకుగూడా ఇట్టినోటీసులే జారీచెయ్యవలసిందిగ కలెక్టరు పోలీసు కమిషనరుకు వ్రాశారు.

ప్రజలు ధైర్యంగా ఉండాలి

జాతీయ వారోత్సవ సందర్భాన రాజాజీ వాలిబర్ సంఘపు ఆధ్వర్యాన వైశాఖబజారు రోడ్డు లలితాభవనంలో జరిగిన సభలో శ్రీ ఎం. భక్తవత్సలంగారు ఇట్టి ప్రమాదపరిస్థితుల్లో ప్రజలు ధైర్యంగా ఉండుట కర్తవ్యమనీ పట్నాలనుంచి బయటకుపోయినవాళ్లు అనవసరంగా ప్రజలు చెదరిపోయే వార్త లేమీ ప్రచారం చెయ్యరాదనీ చెప్పారు.

శత్రువులు ఇండియా తీరంలో దిగితే-

(**)

ప్రజకు ఒరిస్సా ప్రభుత్వంవారి సూచనలు

బైసికిళ్లను మోటారుబండ్లను శత్రువులచేతులలో బడనీయరాదు

సైకిళ్లను ప్రభుత్వంవారి కిచ్చివేయవలెను

కటక్, ఏప్రిలు 12:—

"బర్మాలోను, మూర్రాచ్యానందును జపాను చాల ముఖ్యమగు విజయముల సాధించుకొనినది. వాని నుపయోగించుకొని జపాను సైన్యములు ఇండియాతీరములయందు దిగుటకు ప్రయత్నింపవచ్చును. అట్టి శత్రుప్రయత్నములను భారతదేశము కృతనిశ్చయముతో ప్రతిఘటించి తిరుగగొట్టును. శత్రులీదేశమున నడుగిడుచో వాని నోడించుటయేగాక, పూర్తిగ నిర్మూలించగలమనిగూడ భారత సైనికాధికారులు సంపూర్ణమగు దృఢవిశ్వాసము గలిగియున్నారు."

ఒరిస్సా తీరప్రాంతములందు శత్రులకుపయోగించు వస్తువు లెవ్వియు లేకుండ చేసి నిరోధించు ప్రయత్నముల గురించి ఒరిస్సా ప్రభుత్వమువారు నేడొక ప్రకటనను గావించుచు పై విధముగ దెలిపిరి.

ఆప్రకటనయందింకను ఇట్లుగలదు: సివిలు ప్రజలకుండి బైసికిళ్లను స్వాధీనపరచుకొని వానిని జపాను సైన్యములు తమయుద్ధకార్యముల కెటుల ఉపయోగించుకొనినదో, ఇతర దేశముల యుదంతమును గాంచిన యెడల తెలియగలదు. శత్రువులీ దేశమున దిగిన యెడల వారికి చట్టనట్టి సౌకర్యములు లభింపకుండ జేయవలసియున్నది. అందుచే, అట్టి పరిస్థితులలో అన్ని మోటారుబండ్లను, బైసికిళ్ళను, శత్రులకందుబాటు నందుండని దూరప్రదేశములకు సురక్షితముగ మార్చివేయుటకును, అట్టిది సాధ్యము గానపుడు, వానిని శత్రులకు ఉపయోగపడకుండ శిథిలమొనర్చుటకును ప్రభుత్వమువారుద్దేశించిరి. ఆ పనులను తుదిక్షణమున గావింపవచ్చును. కాని ఈలోగా, అట్టి వాహనములు, బండ్లు యెచ్చటెచట యెవరెవరిదగ్గ నున్నవో ప్రభుత్వమువారు తెలుసుకొని, ఆ సమయము వచ్చినపుడు వానిని శత్రులకందకుండ చేయగల్గి యుండవలెను.

అందుచే, పై చర్యలవసరమగుతరాత్రి మందలి నాల్గు కోస్తాజిల్లాలలోని మోటారు బండ్లను యెక్కడకు తీసుకొని వెళ్లవలెనో యెక్కడ నుంచవచ్చునో దెలుపుచు, జిల్లా అధికారులద్వారా మోటారు డ్రైవర్లకును, యజమానులకును ముందుగ సూచనలంపబడును. బైసికిళ్లను గూడ, తీసుకొని శత్రుల కందకుండ చేయుటకును నిరుపయోగముగ నొనర్చుటకును, వేలిబంధనలు ప్రకటింపబడును. ఈలోగా తరాష్ట్రమునందు గల బైసికిళ్లుగలవారందరును, వానిని రిజిష్టరు చేయించుకొనవలెను. ఇందుకుగాను డిఫెన్సు నిబంధనలక్రింద నిబంధనలు ప్రకటింపబడుచున్నవి.

బైసికిళ్ళను అధికారులకు అప్పగించి కేయవలసిన పరిస్థితులు-అపుడే-కోస్తాకు 20 మైళ్ళలోపు పరకునుగల ప్రాంతములన్నిటి యందును యేర్పడినది. అందుచే నీవిషయమై డిఫెన్సునిబంధనలలోని నిబంధనప్రకారము చర్యగైకొనవలెనని ఉత్తరువుగావించిరి.

ఇక, నీటిపై ప్రయాణ మొనర్చు నౌకలనిషయము. ఇట్టి నౌకలన్నిటిని ఎ తదూరమువరకు అవి ప్రయాణమొనర్చగలవో అంతదూరము యెగువకుతీసుకొనివెళ్లి అచ్చట నిలిపియుంచు టవసరము సముద్రతీరమునగలచోట్లన్నిటిని ఈవిధము వెంటనే తొలగించు టవసరము.

శత్రు లెచటనైన దిగినయెడల ప్రజల కర్తవ్యమును గురించి, పై ప్రకటనయందిటుల దెలుపబడెను. శత్రులు దిగి యుద్ధ చర్యలు ప్రారంభమైనపుడు - ప్రజలు ఎవరి యిండ్లలో వారు కదలకుండ కూర్చొని యుండుట, అన్నిటికంటెను మంచిది. రోడ్లపై ఏ మాత్రమును గుంపులు గుంపులుగా చేరరాదు. అటుల చేరిన యెడల సైనిక వ్యూహములకు అడ్డు తగుంటయే గాక, శత్రువిమానముల బాంబులకు గూడ సరిగావలసి వచ్చును. ఇంట్లో కూర్చున్నచో, బాంబుల ప్రమాదము తప్పుటయేగాక, సైన్యముల రాకపోకలకు గూడ సౌకర్యములు కల్పించినవా రయ్యెదరు.

పై ప్రకటనను బట్టి శత్రు దాడి జరుగుట నిశ్చయ మని యెవరును భావింపరాదు. నూరుగుగ జాగ్రత్తపడుట వుచిత మనియు, ప్రజ లిందుకు అలవడియుండవలె ననియు నుద్దేశములతో ఇప్పు డీ ప్రకటన గావింపబడెను. (ఆ. ప్రె.)

జర్మను తిరుగుదాడులు నిష్ఫలమైనవి

లెనిన్గ్రాడు రంగమున జర్మను పరాజయము

300 శత్రు సైనికులు అధికారులు హతులైరి

మాస్కో, ఏప్రిలు 13:—

లెనిన్గ్రాడు రంగమున "యస్" అనే ముఖ్యమగు దుర్గమును, సోవియటు సైన్యములు గత రాత్రి ఆక్రమించుకొనెను. అంతకు ముందు చాల నేపు ఈ దుర్గము కొరకు ఉభయ పక్షములకును కడు భయంకరమగు పోరాటము జరిగెను. ఆ పోరాటమున జర్మను సైనికాధికారులను, సైనికులను మొత్తము 300 మంది హతులైరి.

ఈ దుర్గమును రక్షించుటకు జర్మనులు చేర్చియుంచిన ప్రతి ఫిరంగియు, ఇతర ఆయుధ పరికరము లన్నియు గూడ పూర్తిగ ధ్వంస మొనర్చబడెను.

మాస్కో రంగమున నిన్నటి దినమున ఉభయ పక్షములకును, అతి తీవ్రమగు పోరాటము జరిగెను. జర్మను సైన్యము లిచట, సోవియటు సైనికశ్రేణులపై అనేక తిరుగుదాడుల సాగించెను. తుదకు జర్మనులు పూర్తిగ తిరుగగొట్టబడిరి. శత్రువులు హతులైన తమ సైనికులలో 200 మందిని యుద్ధరంగమున వదలి తిరిగిపోయిరి.

లెనిన్ గ్రాడునకును, మాస్కోనగరమునకును మధ్యనున్న కాలినిన్ రంగమున, సోవియటుసైన్యములు జర్మను తిరుగుదాడుల పూర్తిగ తిరుగగొట్టుట యేగాక శత్రువుల వెంటబడి చాలదూరము తరుముకొనిపోయి క్రొత్తగ చాలగ్రామములను స్వాధీనపరచుకొనిరి. ఒకచోట శత్రువుల రక్షణప్రాకారముల ఛేదించుకొని లోనికి చొచ్చుకొనిపోయిరి.

కాలినిన్ రంగమున నేమరియొక ప్రదేశమున జరిగినపోరాటమున 320 మంది శత్రుసైనికులును సైనికాధికారులును చంపబడిరి.

కర్స్కు ప్రాంతమున శత్రువులకు తొందరగల్గించుచున్న సోవియటు "గారిల్లా" సైన్యములు అచ్చటచటనున్న చిన్నజర్మను సైనిక శిబిరములపై 48 దాడులు సాగించెను.

12 వ తేదీన ఎక్కువ మార్పు లేదు

మాస్కో, ఏప్రిలు 13:—

గతరాత్రి సోవియటు అధికారులు గావించిన ప్రకటనయందు ఏప్రిలు 12 వ తేదీన ఏ రంగమునందును పరిస్థితుల యందెక్కువ మార్పు జరుగలేదు. 11 వ తేదీన 5 శత్రు విమానములు పడగొట్టబడెను. మన విమానములు రెండు నష్టమయ్యెను."

బల్గేరియా క్రొత్తప్రభుత్వం

(*)

ప్రొ. ఫిలావ్ గారు ప్రధాని యగుట

బోరిస్ రాజు అంగీకారం

బర్లిన్, ఏప్రిల్ 12:—

బల్గేరియాలో క్రొత్త మంత్రివర్గమును ప్రొ. ఫిలావ్ గారు ఏర్పరచినట్లు జర్మను అధికార వార్తాసంఘం దెలుపుచున్నది. ఫిలావ్ గారు ప్రధాని హోదానే గాకుండా, రాజీనామా నిచ్చిన యం. పాపాస్ గారికి బదులుగా విదేశాంగమంత్రి హోదానుకూడా స్వీకరించారు. యుద్ధమంత్రి జనరలు డాసలాలావ్ గారితో కలిసి యితర అయిదుసరు సభ్యులు రాజీనామా నిచ్చిరి.

బోరిస్ రాజు అనుమతి

లండన్, ఏప్రిలు 12:—

బల్గేరియాలో క్రొత్తమంత్రివర్గమును బోరిస్ రాజు అనుమతించాడని బర్లిన్ రేడియో దెలుపుచున్నది. నూతన మంత్రివర్గము యీవాళ ఉదయం సమావేశమై మధ్యాహ్నమపుడు యిచ్చా జరుగుచునే యుండెను. ప్రభుత్వం తరువాత నొక ప్రకటన గావించునని యేంచబడుచున్నది.

విధానమున మార్పు యుండదు

విషీ, ఏప్రిలు 12:—

ప్రొ. ఫిలావ్ గారే ప్రధానిగాను, యం. పాపాస్ బదులు విదేశాంగమంత్రిగా నుంటూ ఏర్పడిన బల్గేరియా క్రొత్తమంత్రివర్గముపట్ల అక్కడి రాజకీయవర్గములవారి మంచి అభిప్రాయమే ఉన్నట్లు సోఫియానుండి విషీ వార్తాసంఘానికి అందినవార్త దెలుపుచున్నది. దేశీయవిధానములోను, అంతర్జాతీయ విధానములో మార్పు యుండదని యెంచబడుచున్నట్లు వార్త దెలుపుచున్నది. బోరిస్ రాజు గారు తలపెట్టియున్న ప్రస్తుతవిధాన మునుమరింత దృఢనిశ్చయముతో సాగించుటకే క్యాబినెటులో మార్పు కలుగజేయబడె నని తెలుస్తున్నది.

క్రొత్త మంత్రివర్గం యిప్పటికే మొదటి సమావేశం జరిపెను. దేశమునకు సంబంధించిన పలు విషయాలు అందు చర్చింపబడెను.

రెండో యుద్ధరంగం

యూరోపు దండయాత్ర సాధ్యపడునా?

బ్రిటనువైఖరి తెలిసికోటానికి ప్రయత్నం

న్యూయార్కు, ఏప్రిలు 12:—

ఈ వేసవిలో యూరోపుపై దండయాత్ర జేసే విషయమై బ్రిటను వైఖరిని తెలిసికొనే ఉద్దేశ్యంతో హాప్కిన్సుగారునుజనరల్ మార్షలుగార్లును లండనుకు వెళ్లినట్లు లండనులోను వాషింగ్టనులోను వ్యాపించిన వార్తల విషయమున ప్రజలలో కొంతఆసక్తి కలిగెను. న్యూయార్కు టైమ్సు పత్రిక దీని విషయమై యిట్లు వ్రాసెను:-యూరోపు దండయాత్రకు నొక సేనను పంపవలెనని అమెరికాకే మనస్సులో నున్నదని యీ దేశంలోను బ్రిటనులోను కొన్ని వార్తాపత్రికలు, చదువరులు ఊహించడం సరికాదని చెప్పబడుచున్నది. బ్రిటను యీ దండయాత్ర కార్యమును పూనుటకు యిష్టపడే యెడల అమెరికానుండి నొకలు ఆయుధ సామగ్రి మున్నగునవి యింకా ఎక్కువగా సాహాయ్యము జేయమని బ్రిటను బహుశా కోరవచ్చునని విలేఖరి దెలుపుచున్నాడు.

ఫిలిప్పీనులలో భయంకరపోరాటము

కారిగడార్ దీవివై 24 గంటలలో 12 విమానదాడులు

సెబూ పరిసరదీవులలో గూడ శత్రుసైన్యములు దిగుట

వాషింగ్టన్, ఏప్రిలు 12:—

"గత 24 గంటలలోను, కారిగడార్ ద్వీపదుర్గముపై జపానువిమానము 12 సారులు దాడులు సాగించెను." అని అమెరికను సైనికాధికారులు నేటి ప్రకటనయందు దెలియజేసిరి.

ఈదాడులలో, దుర్గమునందలి విమానధ్వంసకఫిరంగులు ఆకాశముపైకి, అగ్నిగోళముల భయంకరముగ విరజిమ్ముచుండుటచే, శత్రువిమానములు చాల యెత్తునసే యుండి, తమ బాంబుల నచటనుండి జారవిడువవలసివచ్చెను. అందుచే దుర్గమునందలి ఆస్తికిగాని మనుష్యులకుగాని యెక్కువ నష్టముగలుగలేదు.

మనిలా ఆఖాతముయొక్క దక్షిణతీరమునుండి యు, బాటను ద్వీపకల్పతీరమునుండియు శత్రువులు ఫిరంగిగుండ్లతో, కారిగడార్ ద్వీపమును, దానిపరిసరములయందుగల ఇతర లంకలయందలి దుర్గములను నష్టపరచుటకు ప్రారంభించిరి.

సెబూద్వీపముపై దాడి సాగించుటకు ముందు, రెండు రోజులవాడు జరిగిన పోరాటమున, ఒక జపానుక్రూయిజరు ముంచివేయబడెనని తెలుపబడెను. ఆ క్రూయిజరు "నవక్కూమా" తరగతి నౌకయని ఇపుడు తెలియవచ్చెను.

సెబూ పరిసరదీవులలో శత్రువులు దిగుట

సెబూ ద్వీపము ఆక్రమించుకొనిన పిమ్మట జపానుసైన్యము లిపుడు ఫిలిప్పైనులయందు, అధమము, మరి ఆరు దీవులనైనను జపాను సైన్యములు ఆక్రమించుకొనెను. ఫిలిప్జినలలో లూజాన్ దీవి ప్రధాన మైనది. అదిగాక దానికి దక్షిణమునగల మాస్బేట్, మిండానో దీవులమగూడ ఇపుడు శత్రు స్వాధీనపరచుకొనిరి. మోరోజాతీయుల నివాసస్థానమగు జోలో దీవియు, మిండానోదీవియు గూడ ఇదివరకే శత్రుల స్వాధీనమున నున్నది.

అయినను, ఫిలిప్పీను దీవుల విస్తీర్ణమున సగముకంటే యెక్కువ విస్తీర్ణము ఇంకను శత్రులచే ఆక్రమించుకొనబడలేదని తెలియుచున్నది. ఇంకను ఆక్రమింపబడని దీవులలో పానే, నెగ్రాస్, బోహూల్, లెటి, సమాల్, మొదలగు దీవులు ముఖ్యమైనవి.

ఫిలిప్పీనులయందు మొత్తము ఏడువేల దీవులున్నవి. కాని, వానిలో అత్యధికభాగం చాల చిన్నవి.

ఇంకను సగభాగమునకుపైగా శత్రుస్వాధీనం కాలేదు

కొరిగడాలెనందును, దాని పరిసరములలోని దీవులయందును మాత్రమే గాక, సెబూ, మిండానో, లూజాన్ (ఉత్తర భాగము) దీవులయందు, అమెరికను సైన్యము లింకను ప్రతిఘటించి పోరాడుచునే యున్నవి.

సెబూదీవియందు 12 వేల జపానుసైన్యము దిగెను. ఆ దీవియందలి అమెరికను ఫిలిప్పీను సైన్యములు, శత్రుల తీవ్రముగ నెదిర్చి పోరాడుచున్నవి.

జాంఖాంగ్, డావో, మండానో ప్రాంతములపైకి మిత్రమండలి విమానము లిటీవల గావించిన దాడియందు శత్రులకు అపారమగు నష్టము కల్గింపబడెను.

జర్మాయుద్ధం

స్వా. సమహాకులపై విమానదాడి

యుద్ధరంగములకు చాంగ్ కై షేక్ వెళ్లుట

ఢిల్లీ, ఏప్రిలు 12:—

స్వాపురముపై గత మూడురోజులనుండి శత్రు విమానాలు దాడిచేయుచున్నవి. దాడి వచ్చిన శత్రు విమానాలు 22 లేక 24 ల లో అమెరికా విమానాలు 18 ని పడగొట్టిన వి. అమెరికా విమానాలకు ఏమి నష్టం కలుగలేదు.

మధ్య బర్మాలో సమహాకు (మాచీకి తూర్పు న 12 మైళ్లు) 10 వ తేదీన 600 మంది జపాను సైన్యం దాడిచేసిరి మధ్య తూర్పుబర్మాయందొక పూరుపై జపాను విమానాలు దాడిచేసి చాలమంది స్త్రీలను బిడ్డలను చంపిరి. రెండు ఆస్పత్రులు యిండ్లుకూడ పడగొట్టిరి.

చాంగ్ కై షేక్ గారు యుద్ధరంగములకు వెళ్లుట

చుంగ్ కింగు, ఏప్రిల్ 12:—

చాంగ్ కాయి షేకు దంపతులు బర్మా యుద్ధరంగములను చూచి తిరిగి వచ్చిరి.

జపాను సేనలు బర్మాలో టోంగూకు ఉత్తరదిక్కున దాడిఆదివారంనాడు ప్రారంభించిరి. కాని చీనాసేనలు వారిని బాగు గనిరోధించుచున్నవి. అమెరికా విమానాలు చీనా సేనలకు తోడ్పడుచున్నవి. ప్రజలు చీనా సేనలకు తోడ్పడుచున్నారు. స్వావదిగద్ద యుద్ధం జరుగుచున్నది.

శత్రుసేనలు 6 వ తేదీన యెదాషీ ఈశాన్యదిక్కున చొచ్చుకొని వచ్చినవి. పోరాడదగం యింకో మార్గమున సిట్టాంగు నదిదాటి యదాషీనగరాన్ని చుట్టివేయచూచెను. కాని మనసేనలు 8 వ తేదీన వారినెదుర్కొని 2000 మందిని హతమార్చి కొందరిని ఖైదీలుగ చేసిరి. ప్రస్తుతం యదాషీవద్ద తీవ్రయుద్ధం జరుగుచున్నది.

పలుచోట్ల యుద్ధం

ఢిల్లీ, ఏప్రిల్ 13:—

టాంగుడ్వింగికి సైబుతిడిక్కున మన శిబిరంపై శత్రువులు 1 వ తేదీన దాడిచేసిరి. చాల ఒత్తిడి కలుగుచున్నది. ఇంకా పడమరను మరొకరెండు శత్రుశిబిరాలపై మనసేనలు దాడిచేయుచున్నవి. ఇంకో శత్రుసేన ఫింబాంగునుండి పెద్దరోడు మీదుగ వస్తున్నది. నివరాలేమీ రాలేదు ముందుపోయిన మనసేనలపై శత్రువిమానాలు దాడిచేయుచున్నవి. మనసేనలకు వెనకనున్న గ్రామాలపై గూడ బాంబులు వేసిరి.

ప్రోమునుండి మనసేనలు మరలివచ్చుచున్నపుడు ఐరావతీ నదియందు మన రాయలు విమానాలు జయప్రదంగా పని చేసినవి.

రాబాల్ రేవుపై భయంకరమగు విమానదాడి

చాల జపానునౌకలు తగులబెట్టబడెను

మంటలు 50 మైళ్లవరకు కన్పించెను

కాన్బెరా, ఏప్రిలు 12:—

ఆస్ట్రేలియా సైనికాధికారులు నేడు ఇటుల ప్రకటించిరి:—

మిత్రమండలి విమానములు నిన్నపుడయం న్యూగినీ దీవియందలి "లే" ప్రాంతమును, న్యూ బ్రిటన్ దీవియందలి రాబాల్ రేవు పెగను, సాలమన్ దీవులయందలి పెయిసీ రేవుపైనను తీవ్రమగుదాడుల సాగించి, అచట భూమిపై నున్న శత్రువిమానములలో చాల భాగమును ధ్వంసమొనర్చెను. విమానధ్వంసక ఫిరంగులను శిథిలమొనర్చెను. చాలభవనములు నిర్మూలించెను. నీటివిమానముల కొన్నిటిని ముంచివేసెను. ఈ దాడులనుండి మన విమానములలో రెండుమాత్రమే తిరిగిరాలేదు.

శత్రుల "జీరో" పైటరు విమానములు కొన్ని మన విమానములను అడ్డుదగులుటకు ప్రయత్నించెను. కాని శత్రువిమానములలో రెంటిని మన విమానము శిథిలపరచి పారదోలెను.

అటుపిమ్మట మధ్యాహ్నము మన విమానములు రాబాల్ రేవునందలి శత్రునౌకలపై పెద్దదాడి సాగించెను. ఈదాడిలో శత్రు నౌకలును, రేవునందలి గిడ్డంగులును చాల భాగము తగులబెట్టబడెను. ఇచట లేచిన మంటలు 50 మైళ్లవరకును కన్పించుచుండెను.

నిన్నటిదినమున అమెరికను "ఆకాశదుర్గ" విమానములు కొన్ని ఆస్ట్రేలియను పైటరు విమానములు వెంటలా న్యూగినీ యందలి "లే" రేవుపట్టణముపై దాడిసాగించినపుడు రేవునందున్న శత్రునౌకలలో కొన్నిటికి చాల నష్టము గల్గెను. మన పైటరువిమానములు ఆకాశయుద్ధమున రెండు శత్రువిమానములను పడగొట్టెను. నాల్గింటిని నష్టపరచెను. శుక్రవారమునాడు రేవులరేవుపై దాడినిసల్పెను. భూమిమీద నున్న శత్రువిమానములలో ఎనిమిది "బాంబరు" విమానములను ఒక పైటరు విమానమును ధ్వంస మొనర్చబడెను.

రాయబారములు విఫల మగుట

భారతనాయకుల సంతాపము

బెవిను మంత్రి ప్రకటన

అలహాబాదు, ఏప్రిల్ 12:—

క్రిప్సు రాయబారముల పర్యవసానము విషయమై సర్ తేజబహదూర్ సప్రూగారిట్లు చెప్పిరి:—

ఢిల్లీలో జరిగిన రాయబారములు విఫలమైనందుకు నే నెంత దుఃఖించుచున్నానో మాటలలో తెలుపలేను. ముఖ్యముగా సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారికిని, ఆయన యెవరితో రాయబారములు జరుపుచుండెనో ఆ నాయకులకును గల విభేదములు చాలవరకు తొలగినట్లగపడుటచేత, ఇవి విఫలమగుట నాకు అపరిమితమైన సంతాపము కలుగచేసినది.

ప్రజాప్రతినిధి ప్రభుత్వపద్ధతికి విపత్తు

బొంబాయి, ఏప్రిలు 12:—

క్రిప్సు రాయబార పర్యవసానము విషయమై బొంబాయి మాజీమంత్రి కె. ఎమ్. మున్షీగారిట్లు చెప్పిరి:—

క్రిప్సుగారి రాయబారము విఫలమగుటవలన ప్రపంచములో ప్రజాప్రతినిధిప్రభుత్వపద్ధతికి తీరని విపత్తు సంభవించినది. రాయబారములు సుహృద్భావమున జరుగుట సంతసింపదగినవిషయము. భారతదేశముపై దండయాత్రజరుగుచో దీనిని ప్రతిఘటించు నుద్దేశ్యము సర్వత్ర కలదని యిందువలన స్పష్టమైనది.

సర్ సికందర్ వక్తవ్యము

రావల్పిండి, ఏప్రిల్ 12:—

క్రిప్సు సూచనలను కాంగ్రెసు, ముస్లిమ్ లీగు నిరాకరించిన విషయమై ఆసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి యభిప్రాయమడుగగా ప్రస్తుత మెట్టి అభిప్రాయము తెలుపజాలనని పంజాబు ప్రధాని సర్ సికందరహయత్ ఖాగారు చెప్పిరి. పత్రికలలో ప్రకటింపబడిన ప్రకటనలను, తీర్మానములను లాహోరు వెళ్లనమాదట శ్రద్ధగా చదివినాని తాను అభిప్రాయము తెలుపజాలనని ఆయన చెప్పెను.

బంధువులను చూచుటకు సర్ సికందర్ హజారా జిల్లాలోని టలోకారు వచ్చిరి. ఇచ్చటికుండి తనస్వగ్రామము వెళ్లి వారము రోజులుండి తరువాత ప్రధాని లాహోరు వెళ్లును.

బెవినుగారు

లండను, ఏప్రిలు 12:—

ఇంగ్లాండులోని బ్రిటిషు కార్మికశాఖా మంత్రి యగు ఎర్నెస్ట